ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/



www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 24 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 319 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## మూడు రోజులపాటు మద్యం దుకాణాలు బంద్



## యాదగిరీశుడికి..
# స్వర్ణ గోపుర శోభ


- -50.5 అడుగుల ఎత్తైన పంచతల గోపుర తాపడానికి.. 68కిలోల పసిడి వినియోగం
- -సీఎం రేవంత్ దంపతుల ప్రత్యేక పూజలు
- -5 రోజులుగా గుట్టపై జపాలు, పారాయణలు హెూమాలతో ఉత్సాహపూరిత వాతావరణం
- -ఆదివారం దివ్య విమాన రాజగోపురానికి మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహెూత్సవం
- -సీఎం పర్యటనకు దేవాదాయ శాఖ మంత్రి, కమిషనర్, మంత్రుల గైర్హాజరుపై చర్చ



**భువనగిరి, ఫిబ్రవరి 23 (అక్షరం న్యూస్):** భక్తుల కొంగుబంగారమై యాదగిరిగుట్టపై వెలసిన లక్ష్మీనరసింహస్వామి బంగారు గోపుర ఆవిష్కరణ మహెూత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ అమృత ఘడియల కోసం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న భక్తజనకోటికి స్వర్ణమయ దివ్య విమాన రాజగోపురం దర్శనమిచ్చింది. ఐదురోజులుగా జపతపాదులు,



## టన్నెల్‌లోనే ఎనిమిది మంది ..
## సిచ్యుయేషన్ వెరీ డేంజర్..?



**నాగర్ కర్నూలు, ఫిబ్రవరి 23 (అక్షరం న్యూస్)** ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న 8 మంది పరిస్థితి ఆశాజనకంగా లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. అయితే చివరి వరకు తమ ప్రయత్నాలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఆదివారం దోమలపెంటలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద సహాయక చర్యలను మంత్రి జూపల్లి కృష్ణారావు స్వయంగా పర్యవేక్షించారు. అనంతరం దోమలపెంటలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. కార్మికుల ఆచూకీ లభ్యం కావడానికి మరో రెండు,

## 8 మంది ఐపీఎస్
# అధికారుల బదిలీ




## హైదరాబాద్ వాసులకు గుడ్ న్యూస్

**హైదరాబాద్, ఫిబ్రవరి23 (అక్షరం న్యూస్):** నగరవాసులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టనున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఇప్పటికే పలు ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు నిర్మించగా.. తాజాగా మరికొన్నింటిని నిర్మించేందుకు చర్యలు చేపట్టింది. కేబీఆర్ పార్క్ చుట్టూ స్టీల్ బ్రిడ్జిలు, అండర్ పాస్‌లు నిర్మించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రూ.1,090 కోట్ల అంచనా వ్యయంతో పనులకు హైదరాబాద్ నగరపాలక సంస్థ (జీహెచ్ఎంసీ) టెండర్ నోటిఫికేషన్



## చవకగా కేన్సర్ మందులు, దేశవ్యాప్తంగా
# డేకేర్ సెంటర్లు



### ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

**చతర్పూర్:** కేన్సర్ మందులను చవకగా అందుబాటులో తేవడంతో పాటు దేశంలోని అన్ని జిల్లాల్లోనూ కేన్సర్ డేకేర్ సెంటర్లు తెరవాలని కేంద్ర నిర్ణయించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. మధ్యప్రదేశ్‌లోని చతర్పూర్‌లో బాగేశ్వర్ థామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్ట్ ఇన్‌స్టిరీట్‌కు ప్రధాని ఆదివారంనాడు శంకస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కేన్సర్‌తో పోరాడేందుకు ఈ ఏడాది బడ్జెట్‌లో పలు ప్రకటనలు చేశామని గుర్తుచేశారు. కేన్సర్ మందులు చవకగా దొరికేలా చూసేందుకు, మూడేళ్లలో దేశంలోని అన్ని జిల్లాల్లోనే కేన్సర్ డేకేర్ సెంటర్లు తెరిచేందుకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.ప్రధాని తన ప్రసంగంలో మహాకుంభ్‌ను విజయవంతం చేసేందుకు పారిశుధ్య కార్మికులు, పోలీసులు సిబ్బంది అవిశ్రాంతంగా కృషి చేశారని ప్రశంసించారు. ఐక్యతకు నిదర్శనంగా నిలిచిన 'గ్రేట్‌కుంభ్' ఇదని అన్నారు.

# పడవ బోల్తా
## ఆరుగురు మైనర్‌లు మృతి




## రాజలింగమూర్తి హత్య కేసులో
# ఏడుగురి అరెస్ట్



## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి సీఎం రేవంత్

నేడు నిజామాబాద్, కరీంనగర్, మంచిర్యాలలో పర్యటన



## యాదగిరీశుడికి..

# స్వర్ణ గోపుర శోభ

హోమాలు, పారాయణలు, వేదమంత్ర పఠనంతో గుట్టపై నెలకొన్న ఉత్సవపూరిత వాతావరణం.. ఆదివారం మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవంతో పతాకస్థాయికి చేరింది. ఈ వేడుకల్లో భాగంగా యాగశాలలో నిర్వహించిన మహాపూర్ణాహుతిలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు భక్తిప్రపత్తులతో పాల్గొన్నారు. అసలు ఘట్టమైన స్వామివారి స్వర్ణ దివ్య విమాన రాజగోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవం.. వానమామలై మఠం 31వ మధుర కవి పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో మొదలైంది. జీయర్ అనుమతితో ఆలయ ప్రధానార్చకుడు కాండూరి వెంకటాచార్యులు మహాకుంభ కలశాన్ని శిరసున దాల్చి ఐదు అంతస్తుల ఎత్తున ఉన్న స్వర్ణ గోపురం వరకూ సుమారు 126 మెట్లెక్కారు. సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు క్రతువులో పాల్గొని స్వామివారి స్వర్ణ విమాన గోపురాన్ని ఆవిష్కరించారు. 50.5 అడుగుల ఎత్తు, 10.759 చదరపు అడుగుల వైశాల్యంలో ఉన్న విమాన గోపురానికి స్వర్ణతాపడం చేసేందుకు..68 కిలోల బంగారాన్ని వినియోగించారు.

మహోత్సవం కొనసాగిందిలా...

ఉదయం 11.09 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు యాదగిరిగుట్ట పట్టణంలో వైకుంఠద్వారం వద్దకు.. అక్కడి నుంచి ఘాట్ రోడ్డు వెంట కొండపైన అతిథిగృహానికి చేరుకున్నారు. అక్కడ సంప్రదాయ దుస్తులు ధరించి లిఫ్ట్ ద్వారా తిరువీధిలోకి చేరుకుని యాగశాలను సందర్శించి మహాపూర్ణాహుతిలో పాల్గొన్నారు. 14 నదుల నుంచి సేకరించిన నదీ జలాలతో కూడిన కలశంతో ఉత్తర రాజగోపురం నుంచి దక్షిణ తిరువీధిలో ఏర్పాటు చేసిన మెట్లదారి నుంచి స్వర్ణ గోపురం వద్దకు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన మెట్లెక్కి.. పూలతో అల్లిన తాడు సహాయంతో.. స్వర్ణ దివ్య విమాన (గాలి) గోపురాన్ని సీఎం 11.54 గంటలకు ఆవిష్కరించారు. అనంతరం సుదర్శన చక్రానికి నదీ జలాలతో మహాకుంభాభిషేక సంప్రోక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమం ముగిసిన వెంటనే అక్కడినుంచి త్రితల గోపురం ద్వారా ఆలయంలోకి ప్రవేశించారు. మెట్ల మార్గంలోని ఆంజనేయస్వామి, గండభేరుండ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు సీఎంకు పూర్ణకుంభ స్వాగతం పలకగా.. గర్భాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, అంతరాలయంలోని స్వయంభువులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు శేష వస్త్రాన్ని కప్పి ఆశీర్వచనం చేయగా.. ఆలయ ఈవో ఏ. భాస్కర్‌రావు లడ్డు ప్రసాదం, స్వామివారి చిత్రపటం, స్వర్ణ గోపుర జ్ఞాపికను అందజేశారు. అనంతరం సీఎం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. సీఎం వెంట ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, వేముల వీరేశం, బాలునాయక్, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్, జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. కానీ.. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఉమ్మడి నల్లగొండ ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దేవదాయ శాఖ కమిషనర్ ఎన్. శ్రీధర్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సీఎం పర్యటనకు గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది.

శివరాత్రి ఉత్సవాలకు శ్రీకారం

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో అనుబంధ ఆలయమైన శ్రీ పర్వత వర్ధనీ సమేత రామలింగేశ్వర స్వామి చరమూర్తులు కొలువైన ఉప ఆలయంలో ఆదివారం విఘ్నేశ్వర పూజ, స్వస్తివాచనంతో మహాశివరాత్రి మహోత్సవాలకు శాస్త్రోక్తంగా శ్రీకారం పలికారు.

కార్యకర్తల హంగామా

గుట్టపై సీఎం ఉన్నప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలు హంగామా చేస్తూ భద్రత సిబ్బందితో రెండు చోట్ల గొడవకు దిగారు. దక్షిణ తిరువీధిలో పైకి ఎక్కేటప్పుడు భద్రత సిబ్బంది వారిని నిలిపివేయగా కార్యకర్తలు పైకి చొచ్చుకుపోయేందుకు ప్రయత్నించారు. సీఎం లిఫ్ట్‌లో అతిథిగృహానికి వెళ్లేటప్పుడు ఇదే పరిస్థితి ఎదురైంది. సిబ్బంది ప్రతిఘటించడంతో కార్యకర్తలు హంగామా చేశారు.

దాతలు రాక ఖాళీగా కుర్చీలు

స్వర్ణ దివ్య విమాన గోపురానికి బంగారం, నగదు విరాళంగా అందజేసిన దాతల కోసం తూర్పు రాజగోపురం ఎదురుగా ఏర్పాట్లు చేశారు. కానీ, దాతలు రాకపోవడంతో.. చాలా కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి.

భక్తుల ఇబ్బందులు

సీఎం పర్యటన సందర్భంగా.. ఉదయం 10.45 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట దాకా సర్వదర్శనాలను రద్దు చేయడంతో భక్తులు.. మరీ ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చంటిపిల్లలు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. కొండపైన, కింద, ఆర్టీసీ బస్టాండ్‌లో భక్తులు నిరీక్షించాల్సి వచ్చింది.

## టన్నెల్‌లోనే ఎనిమిది మంది ..

మూడు గంటల సమయం పడుతుందన్నారు.

సమస్య అంతా 100 మిటర్లలోపే ఉందని వివరించారు. నీటితోపాటు బురద అధికంగా ఉందని పేర్కొన్నారు. గత రాత్రి సైతం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిందని చెప్పారు. 8 మంది కార్మికుల రక్షణ కోసమే తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. టన్నెల్‌లోనే దాదాపు ఐదు గంటలు పాటు జూపల్లి కృష్ణారావు గడిపారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. ఆయనపై పరిస్థితిని వివరించారు.

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగ మార్గంలో విపత్తు సంభవించింది. టన్నెల్ లోపల కార్మికులు పనుల్లో నిమగ్నమవుతుండగా.. 14వ కిలోమీటరు వద్ద పైకప్పు ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో సొరంగం లోపల ఎనిమిది మంది చిక్కుకోగా.. పలువురు త్రుటిలో తప్పించుకుని ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ఘటన శనివారం.. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలోని ఎస్ఎల్‌బీసీ ఇన్‌లెట్ సొరంగంలో చోటుచేసుకుంది.

ఈ ఘటనపై సమాచారం తెలియగానే సీఎం రేవంత్ రెడ్డి.. ఉన్నతాధికారులకు అప్రమత్తం చేశారు. సొరంగంలో చిక్కుకున్న వారిని వేగంగా బయటకు తీసుకొచ్చేందుకు సహాయ చర్యలు చేపట్టాలని వారిని ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ఒక్కసారిగా పైకప్పు కూలిపోవడంతో అక్కడ పనులు చేస్తున్న కార్మికులు, ఇంజినీర్లు, ఆపరేటర్లు అయోమయానికి గురయ్యారని సమాచారం.

మొదటి షిఫ్టులో శనివారం ఉదయం దాదాపు 40 మంది సొరంగంలోని పని ప్రదేశానికి చేరుకొనేందుకు పనులకు సిద్ధమవుతుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. సొరంగ మార్గంలోని 14వ కిలోమీటరు వద్ద టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం)తో పనులు జరుగుతున్నాయి. అక్కడ కొన్నాళ్లుగా పైకప్పు నుంచి లీకేజీలున్నాయి. శనివారం నీటి లీకేజీలు కొనసాగుతుండగా మట్టి కూడా ఉబికి రావడంతో పైకప్పు కాంక్రీట్ సెగ్మెంట్స్ ఒక్కసారిగా కుప్పకూలిందని ప్రత్యక్ష సాక్షులు వివరించారు. పని ప్రదేశం నుంచి వెనక్కి దాదాపు 10 సీసీ బ్లాకులు కూలిపోవడంతో 100 మీటర్ల మేర నీరు, మట్టి కూరుకుపోయింది.

టీబీఎంకు సమీపంలో పనులు చేస్తున్న జయప్రకాశ్ అసోసియేట్స్ లిమిటెడ్, రాబిన్‌సన్ కంపెనీకి చెందిన ఇద్దరు ఇంజినీర్లు, ఇద్దరు ఆపరేటర్లు, నలుగురు కార్మికులు అందులో చిక్కుకుపోయారని ఇంజినీరింగ్ వర్గాలు తెలిపాయి. మిగతా 32 మంది వరకు కార్మికులు, టెక్నీషియన్లు బయటకు రాగలిగారు.

దాదాపు నాలుగేళ్ల తర్వాత ఇటీవల ఈ పనులు ప్రారంభించారు. ఆ పనులు ప్రారంభమైన కొద్ది రోజులకే ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ఇక ఈ ప్రమాద ఘటనపై సమాచారం తెలియగానే జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. నాగర్‌కర్నూల్ ఎస్పీ వైభవ్ గైక్వాడ్, కలెక్టర్ బాదావత్ సంతోష్‌లు వెంటనే అక్కడికి చేరుకుని ఇంజినీర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ నుంచి నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆ శాఖ సలహాదారు ఆదిత్యానాథ్‌దాస్ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు.

ఇక నాగర్ కర్నూలు జిల్లాకు చెందిన మంత్రి జూపల్లి కృష్ణారావు అక్కడికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. అనంతరం పరిస్థితులను సమీక్షించారు. అలాగే నీటిపారుదలశాఖ సీఈ అజయ్‌కుమార్ తమ సిబ్బందితో కలిసి సొరంగం వద్ద సహాయక చర్యలను పర్యవేక్షించారు. హైదరాబాద్ నుంచి జాతీయ విపత్తుల నిర్వహణ, రాష్ట్ర విపత్తుల నిర్వహణ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సొరంగం లోపలికి వెళ్లడానికి ఉన్న అవకాశాలపై చర్చలు చేపట్టాయి.

మరోవైపు ఈ ఘటనపై ప్రధాని నరేంద్రమోదీ.. సీఎం రేవంత్‌కు ఫోన్ చేసి ఆరా తీశారు. ఈ ప్రమాదంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు కేంద్రం సంపూర్ణ సహకారం అందిస్తుందని సీఎంకు పీఎం భరోసా ఇచ్చారు. ఆ క్రమంలో వెంటనే ఎన్డీఆర్ఎఫ్ బృందాలను దోమలపెంటకు పంపారు. ఇక సికింద్రాబాద్ నుంచి ఆర్మీ ఇంజినీర్లను సిద్ధం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ 'ఎక్స్' వేదికగా ఈ ప్రమాదంపై ఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు.

## పడవ బోల్తా

పాట్నా : బీహార్ లోని వైశాలిలోనేటి రాత్రి పడవ బోల్తా పడి ఆరుగురు మైనర్ లు చెరువులో మునిగి చనిపోయారు. ఈ సంఘటన వైశాలి ప్రాంతంలో తీవ్ర విషాదాన్ని నింపింది.

సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికులు, గజఈతగాళ్ల సహాయంతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. ఇద్దరు పిల్లలను చెరువు నుండి బయటకు తీశారు. కుటుంబ సభ్యులు వారిని హుటాహుటీన ఆసుపత్రికి తరలించారు. అయితే వారు అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ప్రకటించారు. నీటిలో మునిగిపోయిన మిగిలిన పిల్లల కోసం ప్రత్యేక బృందాలు సహాయక కొనసాగిస్తున్నారు.

ఈ సంఘటన ఆ ప్రాంతంలో సంచలనం సృష్టించింది. పెద్ద సంఖ్యలో ప్రజలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ప్రమాదంలో పిల్లలు చనిపోయిన కుటుంబాల ఇళ్లలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాదం జరిగినప్పుడు పిల్లలందరూ పడవలో సెల్ఫీలు తీసుకుంటున్నారు. దీంతో ఒక్కసారిగా పడవ మునిగిపోయింది. ఇద్దరి మృతదేహాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్ట్‌మార్టం కోసం పంపారు.

వైశాలి జిల్లాలోని భగవాన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతాప్ టాండ్‌లోని లాల్‌పురా గాంధీ మైదాన్ చెరువు వద్ద ఈ సంఘటన జరిగింది. ఇక్కడ సెల్ఫీ తీసుకుంటూ 6 మంది పిల్లలు నీటిలో మునిగి చనిపోయారు. ఈ సంఘటన గురించి సమాచారం అందిన వెంటనే, గ్రామస్తులు పెద్ద ఎత్తున సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం అందిన వెంటనే భగవాన్‌పూర్ పోలీస్ స్టేషన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సహాయంతో, చెరువులో మునిగిపోయిన వారికోసం గాలిస్తున్నారు.

కాగా గల్లంతైన వారిని ప్రతాప్ టాండ్ షేర్పూర్ నివాసితులుగా గుర్తించారు. 15 ఏళ్ల ప్రియాంషు కుమార్, 17 ఏళ్ల వికాస్ కుమార్ లను లోతైన నీటి నుండి బయటకు తీశారు. మిగిలిన నలుగురు కోసం చెరువులో గాలిస్తున్నారు.

### చవకగా కేన్సర్ మందులు, దేశవ్యాప్తంగా

## డేకేర్ సెంటర్లు

వేలాదిమంది వైద్యులు, వలంటీర్లు అకింతభావంతో, కేవల సేవాభావంతో పనిచేశారని అన్నారు. దేశంలోని మత, సాంస్కృతిక సంప్రదాయాలను విమర్శిస్తున్న వారిపై ప్రధాని నిశిత విమర్శలు గుప్పించారు. కొందరు నేతలు మతాన్ని పరిహసిస్తూ, ప్రజలను విడగొడుతూ, తరచు దేశాన్ని, విశ్వాసాలను బలహీనపరిచే విదేశీ శక్తులకు మద్దతు పలుకుతున్నారని అన్నారు. శతాబ్దాలుగా హిందూయిజాన్ని వ్యతిరేకించే వారు మన నమ్మకాలు, ఆలయాలు, సంస్కృతి, సంప్రదాయాలపై దాడులు చేస్తూనే ఉన్నారని అన్నారు. ప్రగతిశీలక మతాన్ని, ఐక్యతను దెబ్బతీయడమే వారి లక్ష్యంగా ఉందన్నారు. ఈ క్రమంలో దేశంలో ఐక్యతా మంత్రాన్ని జాగృతం చేసేందుకు ధీరేంద్ర శాస్త్రి విశేష కృషి చేశారని, ఆయన చొరవతో ఇప్పుడు కేన్సర్ ఇన్స్టిరేట్ నిర్మాణం జరుగుతోందని చెప్పారు.

ఒక వార్డుకు ప్రధాని తల్లి పేరు

భాగేశ్వర్ థామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లోని ఒక వార్డుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాతృమూర్తి హీరాబెన్ మోదీ పేరు పెట్టనున్నట్టు ధీరేంద్ర శాస్త్రి ప్రకటించారు. రూ.200 కోట్ల అంచనా వ్యయంతో రెండు, మూడేళ్లలో ఆసుపత్రి నిర్మాణం పూర్తవుతుందని చెప్పారు. నిస్సహాయులు, ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన కేన్సర్ పేషెంట్లకు ఉచితంగా ఇక్కడ వైద్య సేవలను అందిస్తామని తెలిపారు.

### 8 మంది ఐపీఎస్

## అధికారుల బదిలీ

**హైదరాబాద్, ఫిబ్రవరి23(అక్షరం న్యూస్):**
తెలంగాణలో 8మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ ట్రాఫిక్ విభాగం అదనపు కమిషనర్‌గా ఉన్న పి.విశ్వ ప్రసాద్‌ను హైదరాబాద్ క్రైమ్స్ అదనపు సీపీగా నియమించారు. హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీగా జోయల్ డేవిస,సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీగా డాక్టర్ గజారావు భూపాల్, ఎస్.చైతన్యకుమార్‌ను హైదరాబాద్ స్పెషల్ బ్రాంచ్ డీసీపీగా, నవీన్ కుమార్,బి.రామిరెడ్డిలను సీఐడీ ఎస్పీలుగా, సిహెచ్ శ్రీధర్‌ను ఇంటెలిజెన్స్ ఎస్పీగా నియమించారు. గవర్నర్ ఏడీసీగా ఉన్న సంకీర్త్‌ను అదే స్థానంలో ఎస్పీ పదోన్నతిపై కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి సీఎం రేవంత్

**హైదరాబాద్, ఫిబ్రవరి23**
**(అక్షరం న్యూస్):**
కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికను సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. సిటింగ్ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు పార్టీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి తరఫున స్వయంగా ప్రచారం చేపట్టనున్నారు. సోమవారం ఒక్కరోజే ఏకంగా మూడు జిల్లాలు పర్యటించి ప్రచార సభల్లో పాల్గొంటున్నారు. ఉదయం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి ఉదయం 11.30 గంటలకు నిజామాబాద్‌కు చేరుకుని అక్కడి ప్రచార సభలో పాల్గొననున్నారు.అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు మంచిర్యాలకు చేరుకుని అక్కడి ప్రచార సభలో మాట్లాడతారు. సాయంత్రం 4 గంటలకు కరీంనగర్ చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తారు. ఈ మూడు జిల్లాల్లో సభలను ఆయా జిల్లాలకు చెందిన పట్టభద్రులు, కార్యకర్తలతో ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ గెలుపు కోసం నాలుగు ఉమ్మడి జిల్లాల మంత్రులు, ఇన్‌చార్జ్ మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. ఇక సీఎం రేవంత్ సైతం దిగనుండటంతో ఎన్నిక రసవత్తరంగా మారింది.

### మూడు రోజులపాటు మద్యం

## దుకాణాలు బంద్

**హైదరాబాద్, ఫిబ్రవరి23(అక్షరం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలో మూడు రోజులపాటు మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఈనెల 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు%ౌ% తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మద్యం దుకాణాలు మూతపడబోతున్నాయి.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది ఎన్నికల సంఘం. ఇక ఎన్నికల సంఘం నిర్ణయం మేరకు తెలంగాణ ప్రభుత్వం ఈ ఆదేశాలను జారీ చేసింది. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ నాలుగు జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఎన్నికల పోలింగ్ ఈనెల 27వ తేదీన జరగనుంది. అందుకే%ౌ% వైన్స్ మూసివేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి

### రాజలింగమూర్తి హత్య కేసులో

## ఏడుగురి అరెస్ట్

భూపాలపల్లి (అక్షరం న్యూస్):జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని రెడ్డి కాలనీలో ఈ నెల 19 రాత్రి సామాజిక కార్యకర్త నాగవెల్లి రాజలింగమూర్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ హత్య కేసుకు సంబందించిన వివరాలను ఆదివారం జిల్లా పోలీసు కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే వెల్లడించారు.

భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా వున్న ఎకరం భూ తగదా విషయంలో ఈ హత్య జరిగినట్లు తెలిపారు. నిందితులు రాజలింగమూర్తి కంట్లో కారం చల్లి రాడ్లతో దాడి చేసి కత్తులతో పొడిచి చంపారని తెలిపారు. హత్య ఘటనలో 10మందిపై కేసు నమోదు కాగా 7గురు వ్యక్తులు భూపాలపల్లి కి చెందిన రేణుకుంట్ల సంజీవ్, పింగిలి సేమంత్, మోరే కుమార్, కొత్తూరి కిరణ్, రేణికుంట్ల కొమురయ్య, దాసారపు కృష్ణ, రేణికుంట్ల సాంబయ్య లను అరెస్టు చూపారు.

మరో ముగ్గురు వ్యక్తులు భూపాలపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పుల్ల సురేష్, పుల్ల నరేష్ లు పరారీలో ఉన్నట్లు త్వరలోనే పట్టుకుంటామని ఎస్పీ తెలిపారు.

ఈ సమావేశంలో భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, చిట్యాల సిఐ మల్లేష్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి గణపురం, రేగొండ, టేకుమట్ల ఎస్సై లు సాంబమూర్తి, రమేష్, అశోక్, సందీప్, సుధాకర్, రాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## హైదరాబాద్ వాసులకు గుడ్ న్యూస్

జారీ చేసింది.కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ సమస్య అధికంగా ఉన్న విషయం తెలిసిందే. ఆ మార్గం గుండా వెళ్లాలంటే ప్రయాణికులకు చుక్కలు కనపడతాయి. ఒక్కోసారి ముందుకు వెళ్లాంటే గంటల కొద్దీ వేచి చూడాల్సిన పరిస్థితులు ఉంటాయి. అయితే దీన్ని అధికమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. నగరవాసుల కష్టాలు తీర్చేందుకు చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే కొన్ని నెలలుగా రేవంత్ రెడ్డి సర్కా ర కసరత్తు చేస్తోంది. జీహెచ్‌ఎంపీ అధికారులతో సమీక్షలు నిర్వహించి ఏడు స్టీల్ బ్రిడ్జిలు, ఏడు అండర్ పాస్‌ల నిర్మించాలని నిర్ణయించారు. హెచ్ సిటీ ప్రాజెక్టుల్లో భాగంగా వీటిని నిర్మించేందుకు చర్యలు చేపట్టారు.ఈ మేరకు రూ.1,090 కోట్లతో రెండు ప్యాకేజీలుగా పనులు చేసేందుకు జీహెచ్‌ఎంసీ నోటిఫికేషన్ ఇచ్చింది. ఫిబ్రవరి 27 నుంచి మార్చి 24 వరకూ బిడ్ వేసుకోవచ్చని బల్దియా ఇంజనీరింగ్ విభాగం తెలిపింది. మార్చి 10న జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రి బిడ్ మీటింగ్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మార్చి 26న బిడ్ ప్రైజ్ ఓపెన్ చేయనున్నట్లు వెల్లడించారు. దీంతో నగరవాసులకు జీహెచ్‌ఎంసీ గుడ్ న్యూస్ చెప్పినట్లు అయ్యింది.

## విమర్శలు కాదు.. ఎరువులు తెప్పించండి

### రాష్ట్ర బీజేపీ నేతలకు మంత్రి తుమ్మల సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 23 : రాష్ట్రంలో ఎరువుల లభ్యతపై విమర్శలు చేయకుండా కేంద్రం నుంచి ఎరువులను తెప్పించాలని రాష్ట్ర బీజేపీ నేతలకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్రంలో రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని బీజేపీ పెద్దలు ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలకు మద్దతిస్తే మంచిదన్నారు. ఇప్పటికే ఎరువుల సరఫరాకు సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు ఢిల్లీకి వెళ్లి కేంద్రాన్ని కోరినట్టు తెలిపారు. ఆదివారం వ్యవసాయ అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో యూరియా కొరత లేదని, రైతులు ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరంలేదన్నారు. ఈ వారంలో మరో 81,800 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి రానుందని తెలిపారు. గత యాసంగికంటే ఈసారి 2.59 లక్షల మెట్రిక్ టన్నులు అదనంగా కొనుగోలు చేసినట్టు వెల్లడించారు. కేంద్రం నుంచి 8.54 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా.. ఇప్పటివరకు రాష్ట్రానికి 6.81 లక్షల మెట్రిక్ టన్నులే వచ్చిందన్నారు. ఎరువుల విషయంలో కేంద్రంతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతున్నామని, ఎరువులు పంపాలంటూ కేంద్రానికి తాను లేఖలు కూడా రాస్తున్నట్టు చెప్పారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..

ఎమ్మెల్యే రాగమయి

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అండగా ఉంటా... ఎమ్మెల్యే

నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ను ప్రారంభించిన..

ఎమ్మెల్యే మట్టా రాగమయి







**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి తల్లాడ/ 23 (అక్షరంన్యూస్)**

కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు.నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయమును తల్లాడ పట్టణంలో ఏర్పాటు చేశారు.ఆదివారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ హాజరై తల్లాడ పట్టణం నందు నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయమును ఆమె చేతుల మీదగాప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే అన్నారు.. రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , మంత్రులు అందరూ అభివృద్ధి సంక్షేమంతో పాటు పేదల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు.

.6 గ్యారంటీలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు..రైతును రాజును చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించేందుకు కృషి చేయాలని అన్నారు,

మెజార్టీ స్థాయిలో స్థానిక సంస్థలు గెలిచి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కానుక ఇవ్వాలని స్పష్టం చేశారు.. గత పది ఏళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని పేర్కొన్నారు. అనంతరం మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కి శాలువాతో కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , కల్లూరు ఏఎంసీ చైర్మన్ శ్రీమతి భాగం నీరజ చౌదరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దూండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి,

దీవెన కృష్ణయ్య,జక్కంపూడి కిషోర్, సొసైటీ డైరెక్టర్ గోవిందు శీను, దగ్గుల నాగిరెడ్డి, వడ్డే రామారావు, కంచిపోగు వెంకటేశ్వర్లు,యూత్ జిల్లా నాయకులు కటిక కిరణ్ కుమార్, అడపా అనిల్ చౌదరి,యూత్ మండల ఉపాధ్యక్షుడు వారాల అజయ్, గుజ్జులపూడి చింటూ, ఎస్ కె.జమాల్, బుజ్జి బాబు, మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## సుజాతనగర్ లో పులిజాల శ్రీనివాసరావు (వాసు) నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న..రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 23 (అక్షరంన్యూస్)**

సుజాతనగర్ మండలం పరిధిలోని నాయకులగూడెం గ్రామంలో శ్రీనివాస ట్రేడర్స్ అధినేత పులిజాల వెంకటేశ్వరరావు కుమారుడు పులిజాల శ్రీనివాసరావు (వాసు) నూతనంగా నిర్మించిన గృహానికి గృహప్రవేశం జరిగింది. ఆదివారం జరిగిన వేడుకల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీరహన్మంతరావు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, మున్నూరు కాపు సంఘం నాయకులు కోరుబోయిన నాగేశ్వరరావు, రావి రాంబాబు, బత్తుల రమేష్, బాపట్ల మురళి, పాల్వంచ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, ఏడిఈ వెంకటేశ్వరరావు, ఉండేటి శాంతివర్ధన్, శ్రీకాంత్, చిన్న పండులి, తదితరులు పాల్గొన్నా

## పొలంపల్లిలో ఘనంగా నవగ్రహ విగ్రహాల ప్రతిష్టా



**కరీంనగర్, తిమ్మాపూర్ ఫిబ్రవరి 23 (అక్షరం న్యూస్)**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లిలోని శివ-ఆంజనేయ ఆలయంలో నవగ్రహ విగ్రహాల ప్రతిష్టాపన, ఆంజనేయ శిఖర ప్రతిష్టాపన మహోత్సవాలను ఆదివారం ఆలయ నిర్వాహకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మయూరగిరి పీఠాధిపతులు ప్రముఖ జ్యోతిష్య - వాస్తు - ఆగమ శాస్త్ర పండితులు నమిలికొండ రమణాచార్యుల ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా విగ్రహమూర్తులకు జల,ధాన్య,పలపుష్పాదివాసములతో అభిషేకములు, మహా పూర్ణాహుతి గావించి వేద పండితులు రామకృష్ణమాచార్యులు,ఆలయ పురోహితులు లక్ష్మీనరసింహచార్యులు,వినయ్, వివేక్, ఆకాష్ గీతాచార్యుల మహామంత్రోచ్చారణల నడుమ విగ్రహలను ప్రతిష్టించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిష్టాపనను తిలకించారు.అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ,అన్నప్రసాదాలను ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వహకులు గ్రామ మాజీ సర్పంచులు , మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డ్ మెంబర్లు ఆలయానికి వచ్చే చుట్టుపక్కల గ్రామాల్లోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మురాయించిన టికెట్ మిషన్: ఆగిన ఆర్టిసి చక్రాలు

- అయోమయంలో డ్రైవర్ కండక్టర్
- రాత్రి సమయంలో 40 నిమిషాలు ఆగిన బస్సు
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న మహిళలు చిన్నారులు
-బస్సులో ఛార్జింగ్ సౌకర్యం కల్పించని అధికారులు
-అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డ ప్రయాణికులు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 23/అక్షరం న్యూస్:**

ఆర్టిసి అధికారుల నిర్లక్ష్యం తో రాత్రి సమయంలో సుమారు 45 నిమి షాలు బస్సు ఆగిపోయిన సంఘటన ఆది వారం చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రా



త్రి 7 గంటలకు ఎల్లారెడ్డి నుండి కామారెడ్డి కి బయలుదేరింది ఆదివారం ఎల్లారెడ్డి మా ర్కెట్ డే కావడంతో మహిళలు చిన్నారుల తో బస్సు కిక్కిరిసిపోయింది బస్సు ఎల్లారె డ్డి నుండి కేవలం రెండు కిలోమీటర్ల దూరం లోఉన్న గండిమాసానిపేట స్టేజి వద్దకుచేరు కోగానే కండక్టర్ వద్దఉన్న టికెట్ మిషన్ చా ర్జింగ్ లోపంవల్ల మురాయించింది ఆర్టీసీ అ ధికారుల నిర్లక్ష్యం వల్ల బస్సులో టికెట్ మి షన కు చార్జింగ్ సౌకర్యం కరువైంది గత్యం తరం లేక కండక్టర్ బస్సును అక్కడే ఆపేసి దగ్గరలో ఉన్న కిరాణా షాపులో టికెట్ మి షన్ కు ఛార్జింగ్ పెట్టాడు సుమారు 40 ని మిషాలు చార్జింగ్ పెట్టినా మిషన్ చార్జ్ కాక పోవడంతో కండక్టర్ ప్రయాణికులను అదే డిపోకు చెందిన వేరే బస్సులోకి ఎక్కించా డు రాత్రి సమయం కావడంతో బస్సులో ప్ర యాణిస్తున్న మహిళలుచిన్నారులుతీవ్ర ఇ బ్బందులను ఎదుర్కొన్నారు ఆర్టీసీ అధికా రులనిర్లక్ష్యంతోబస్సులో చార్జింగ్ సౌకర్యం కనిపించని ఆర్టీసీ అధికారులపై మండిప డ్డారు ఇకనైనా ఆర్టీసీ అధికారులు మేల్కొ ని టికెట్ మిషన్ కు చార్జింగ్ సౌకర్యం తో పాటు మారుతున్న కాలానుగుణంగా ప్ర యాణికుల సౌకర్యార్థం బస్సులో సెల్ ఫోన్ చార్జింగ్ సౌకర్యం కూడా కల్పించాలని కోరు తున్నారు

## అంగరంగ వైభవంగా శివాలయం ప్రతిష్ట...

### పినపాక గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం..
### ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి .





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి తల్లాడ/ 23 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం పినపాక గ్రామంలో శివాలయం ప్రతిష్ట మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. నూతనంగా శివాలయం విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు.

ఇందులో భాగంగానే సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ శివాలయం విగ్రహప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని పూజలు చేశారు. అన్ని వర్గాల ప్రజలు తమ ఇష్టదైవాన్ని కొలవాలని, ఆధ్యాత్మిక చింతలను అలవర్చుకుంటే మానవుని జీవితం సాగించాలని ఆ దేవుని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుర్రం శ్రీను, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, కటిక కిరణ్ కుమార్, అడపా అనిల్ చౌదరి, జమాల్, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వినూత్న ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 23:**

జనగామ జిల్లా కేంద్రంలోని వినూత్న ఆర్థోపెడిక్ అండ్ జనరల్ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్యసేవలు అందించడం జరుగుతుందని ఆసుపత్రి డైరెక్టర్లు మల్లారెడ్డి, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ గోపిచంద్ లు తెలిపారు. ఆదివారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంను జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా మారుజోడు రాంబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల కోసం నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసిన వినూత్న ఆర్థోపెడిక్ అండ్ జనరల్ హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. శిబిరంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 200 మందికిపైగా బిపీ, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో ల్యాబ్ టెక్నిషియన్లు వేణుగోపాల్, కడారి శ్రీను. శేఖర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు

## బారసాల వేడుకలో హాజరై..చిన్నారిని ఆశీర్వదించిన...టీజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/తల్లాడ 23 (అక్షరంన్యూస్)**

ఏనుకూరు : మండలంలోని నూకలంపాడు (సోముల గడ్డ) గ్రామంలో టీజీ ఐ డి సి చైర్మన్ వ్యక్తిగత సహాయకుడు పునాటి శ్రీనివాస్ చిన్న కుమారుని బారసాల వేడుకలో పాల్గొని చిన్నారిని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ చైర్మన్ మువ్వా విజయబాబు శ్రీవల్లీ దంపతులు ఆశీర్వదించారు.





## శివాలయంలో కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక పూజలు.

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ తల్లాడ 23 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం పాత పినపాక గ్రామంలో

శ్రీ శ్రీ శ్రీ సోమలింగేశ్వర స్వామి వారి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలోవారి వెంట ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్,కృష్ణయ్య,తల్లాడ మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు నేలవల్లి రాంబాబు, జమాల్, దుగ్గిదేవర రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



# యువత రాజకీయాల్లోకి రావాలి ...



### ఎప్పుడూ? ఎందుకు? ఎలా? అవసరమా?

### యువత కి అవకాశం/ప్రాధాన్యత కల్పిస్తే.. నేను సైతం.. మార్పు కోసం..

### కె.మురళీమోహన్ కుమార్.

**హైద్రాబాద్/ ఫిబ్రవరి 23/ అక్షరం న్యూస్ :**
ప్రస్తుత సమాజంలో,సమకాలీన రాజకీయాలలో, రాజకీయతర విషయాల్లో కూడా యువత యొక్క పాత్ర,ప్రాధాన్యత, ప్రాముఖ్యం స్పష్టంగా వినిపిస్తూ ఉంది, అంతేకాకుండా రాజకీయ నాయకులు,పలువురు మేధావులు,ఉన్నత విద్యావంతులు ,సామాజిక చైతన్యంకలిగిన ప్రముఖులు కూడాచాలా సందర్భాల్లో తెలియజేసే పదం యువత రాజకీయాల్లోకి రావాలి... నిజమే యువత రాజకీయాల్లోకి రావాలి కానీ, ఎందుకు రావాలి? ఎవరికోసం రావాలి ?ఎప్పుడు రావాలి? ఎలా రావాలి? అసలుఆ అవసరం ఉందా అంటే...ఉంది అనే వారితో పాటు, లేదు అనేవారు కొంత మంది లేకపోలేదు... నకెందుకులే ఎవరు ఎటుపోతే అనే ధోరణి.. రాబోయే రోజుల్లో మరల ఉద్యమాల, నిరసనలు కి దారి తీసే ప్రమాదం ఎంతైనా ఉంది.కానీ రాజకీయాలలో కి రావాలి.. అనే ఆలోచన యువత లో ఉంది ఇది మనం గమనించాల్సిన విషయం ఎందుకంటే 2026వ సంవత్సరానికి భారతదేశము మొత్తము 40శాతం యువతతో నిండిఉంటుంది ఇది ఒక రకంగా గర్వకారణం ఎందుకంటే ప్రపంచంలో ఏ దేశానికి కూడా ఇంత యువశక్తి లేదు కేవలం మన భారత దేశంకి మాత్రమే కలిగిన అరుదైన ఘనత ఈ యువ శక్తితో ,మేధాశక్తితో మనము ప్రపంచాన్నే శాసించవచ్చు, ఎన్నో విలువైన అద్భుతాలను ఆవిష్కరణలను సృష్టించవచ్చు, రాజకీయాల్లో కూడా బలమైన ప్రత్యామ్నాయం చూపించవచ్చు. ఇది నాణానికి ఒకవైపు మరోవైపు ప్రస్తుతం ఉన్న సామాజిక పరిస్థితుల, భౌగోళిక ప్రభావం ,వింత పోకడలు,ఆర్థిక పరిపుష్టి దృష్ట్యా కొంతమేర యువత విదేశాల వైపు మొగ్గు చూపుతుంటే మరి కొంత యువత వ్యసనాలకు బానిస అయ్యి వాళ్ళ యొక్క జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు. మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత క్రికెట్ బెట్టింగులు, జూదం ,మద్యం కి అలవాటు పడి వారి యొక్క కెరీర్ ని నాశనం చేసుకుంటున్నారు. ఇకపోతే దేశాన్ని శాసించే/ప్రభావితం చేసే రాజకీయ పార్టీల విషయంలోకి వస్తే బహిరంగంగా చాలా సందర్భాల్లో రాజకీయ నాయకులు, విశ్లేషకులు, మేధావులు అందరూ కూడా యువత రాజకీయాల్లోకి రావాలి మార్పుని తీసుకురావాలని చెప్తారు కానీ అది అమలుపరిచే నాయకులు ఎంత మంది ఉన్నారనేది మనందరికీ తెలిసిన విషయమే... ఒకప్పుడు 70వ 80వ, 90వ దశకాలలో చాలా రాజకీయపార్టీలు ప్రాంతీయ, జాతీయస్థాయిలో పుట్టుకొచ్చి సమాజంలోనూ దేశంలోనూ పలు పెను మార్పులు సృష్టించాయి, ఆ దిశగా వారు సఫలీకృతులయ్యారు కానీ నేడు అటువంటి పోరాటపటిమ, స్ఫూర్తి తగ్గి కేవలం రాజకీయాలు అంటే వారసత్వ రాజకీయాలు అనే విధంగా తాత తండ్రి ,కొడుకు, మనవడు, కూతురు, మనవరాలు, మేనల్లుడు, తమ్ముడు, ఇట్లా కేవలం ఒక బంధు వర్గం మీదే ఆధారపడి రాజకీయాలను శాసిస్తున్నారు... ఎక్కడో అడపాదడపా కొంతమంది యువకులు వారి శక్తి సామర్థ్యాల్లో రాజకీయాల్లోకి వచ్చి రాణించినా, ఒక స్థాయి వరకు వచ్చినతర్వాత వారి యొక్క ఎదుగుదలని నిర్వీర్యం చేస్తున్నారు, ఒకప్పుడు రాజకీయ పార్టీల్లో ప్రతి ముఖ్యమైన వ్యక్తికి ఒక విదురుడు లాంటి తరువాతి స్థానం (సెకండ్ జనరేషన్ ) అనే విధంగా ఒకరు ఉండేవారు, ఈ ఇద్దరు వ్యక్తుల్లో ఒక అతను పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం పనిచేస్తే మరొకరు ప్రజలలో నిత్యం ఉంటూ వారి యొక్క సమస్యలు పరిష్కారం కోసం పోరాడుతూ బలమైన నాయకత్వం కలిగిన నాయకుడిగా ఎదిగే క్రమంలో ముందుకు వెళ్లేవాడు, ఉదాహరణకి వాజపేయి.. అద్వానీ,వైయస్ రాజశేఖర్ రెడ్డి... కెవిపి రామచంద్రరావు, నేటి మోదీ,అమిత్ షా ల వరకు రెండవ స్థానంలో ఒక కీలక వ్యక్తి ఉండేవారు.. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి ఎక్కడా కనిపించట్లేదు, తండ్రి తర్వాత కొడుకు లేకపోతే కూతురు లేకపోతే మనువడు/మనవరాలు అనే విధంగాన ఉంది.ఇటీవలి రాజకీయాలలో అడపాదడప కొత్త వాళ్లకి, కొత్త యువతీ,యువకులకు అవకాశం కల్పిస్తున్నా అది ఎక్కువ మేర ప్రభావం చూపెట్టడములేదు ఉదాహరణకి ఢిల్లీ పంజాబ్ రాష్ట్రాల్లో కొత్త పార్టీ తరఫున కొంతమంది వెలుగులోకి వచ్చారు అలాగే గత కొద్ది కాలంగా ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల్లో కూడా అక్కడక్కడ కొంత మంది యువకులు ఇటు పార్టీల ద్వారా, ఇండిపెండెంట్గా నిలబడుతున్నారు కొన్ని సందర్భాల్లో ఇండిపెండెంట్ లు గెలిచిన కూడా దాఖలాలు ఉన్నాయి. అంతేకాకుండా 1980,90వ దశకంలో ఎక్కువ శాతం ఇండిపెండెంట్లు ప్రధాన పార్టీలకు కూడా ముచ్చట్లు పట్టించి గెలిచిన రోజులు ఉన్నాయి,సామాజిక చైతన్యం కలిగించిన యువ నాయకులు జైలు లో ఉండి కూడా ఎం ఎల్ ఏ లు గా గెలిచిన సందర్భాలు లేకపోలేదు.కానీ నేడు ఆంధ్ర, తెలంగాణ ప్రాంతంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో కొంతమేర పంచాయతీ మరియు పంచాయతీ ఎలక్షన్స్ లోయువకులు ముందుకు వస్తున్నప్పటికీ పంచాయతీ ఎన్నికల్లో కూడా పార్టీల అభ్యర్థులే ప్రధాన భూమిక పోషించి కొత్తవారికి అవకాశం లేకుండా చేస్తున్నారు,మరి ఇంత ఇలాగ వారసత్వ రాజకీయాలు మరియు గ్రూపు రాజకీయాలు రాజ్యమేలుతున్న రోజుల్లో యువతని రాజకీయాల్లోకి రావాలని పిలిచే మేధావులు దీనికి ఏం సమాధానం చెబుతారు? వారికి అండగాఎవరు నిలబడతారు? ఎవరు వారిని చైతన్యవంతం చేస్తారు ? ఆర్థికంగా సపోర్ట్ చేసేవారు ఎవరు? మరి ఈ ప్రశ్నలకు బదులేవి??????.

రాజకీయాలలోను, కార్పొరేట్ సంస్థల లోను,వివిధ రంగాల్లో యువత ప్రధాన భూమిక పోషించాలి అంటే మార్గం లేదా ???.. ఉంది.. అది. ఎలా అంటే ప్రపంచ దేశాలు మరియు భారతదేశంలో కూడా ఇప్పుడు అతి కొద్ది అంతర్జాతీయ,. జాతీయ కార్పొరేట్ కంపెనీల్లో/సంస్థలు సీఈవోలుగా/నిర్వహణ అధికారి గా 40 నుంచి 45 ఏళ్ల వయసు గల వారిని నియమిస్తున్నారు అంటే 40 నుంచి 45 ఏళ్ల వయసు యువకులు ఆయా సంస్థల యొక్క గతి స్థితిని మార్చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉండటం తో పాటు వారు ఎన్నో ఆవిష్కరణలు, సిస్టమ్స్ ని నెలకొల్పుగతారని కంపెనీ యాజమాన్యం నమ్మడం,ఇది ఋజువడం దీనికి ప్రత్యక్ష ఉదాహరణ...అదే పద్ధతి ప్రకారం మనం గనక రాజకీయాల్లోనూ మరియు ఇతర సంస్థలు,చట్ట సభల్లో 40 నుంచి 45 సంవత్సరాలతో పాటు 30 నుంచి 35 సంవత్సరాలు వయసుగల వారిని కూడా రాజకీయాల్లో కనక మనము ప్రోత్సహిస్తే భారత దేశము ప్రపంచ పటంలో నెంబర్ వన్ గా నిలవడానికి ఎంతో సమయం పట్టదు, దానికి మనం చేయాల్సింది మూలలను ఎంచుకొని అంటే గ్రామాలే దేశానికి. పట్టుకొమ్మలు అన్న బాపూజీ నినాదాన్ని గట్టిగా నమ్మి, గ్రామాల్లో నుంచి ఈ నూతన వరవడికి శ్రీకారం చుట్టాలి అంటే గ్రామాల్లో ఉన్నత విద్యావంతులైన యువకులకు గ్రామంలో పెద్దవాళ్లు మరియు ఇతర రాజకీయ పార్టీ నాయకులు భూస్వాములు, ధనవంతులు అందరూ కలిసి వారి గ్రామంలో ఒక ఉన్నత విద్యావంతున్ని పంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకొని అతనికి పాలనా పగ్గాలు అందించి సూచనలు సలహాలు అందజేసి గ్రామాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్లే లాగా నిర్ణయం తీసుకోవాలి, ఆ గ్రామంలో అందరి చేత మనల్ని పొందిన యువకుడు(సర్పంచ్) గ్రామంలో చదువుకొని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన ఎంతోమంది విద్యావంతులను ఒక చోటికి చేర్చి గ్రామంలో ముఖ్య అవసరాలైన విద్య, తాగునీరు, వైద్యము, ఉపాధి తదితర అంశాలపై దృష్టి సారించి గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లే లాగా తోడ్పడితే రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అతి కొద్ది కాలంలోనే ఎన్నో ఆదర్శవంతమైన గ్రామాలు రూపుదిద్దుకొని గ్రామాల నుండి మండలాలు నుంచి జిల్లాలు జిల్లాల నుంచి రాష్ట్రాలు అభివృద్ధి చెందటానికి ఎంతో సమయం పట్టదు ,దీనికి కావాల్సిన పలువురు సామాజిక మార్పుకోసం పాటు పడే మేధావులు, రాజకీయ పార్టీలు, రాజకీయాలనుండి విశ్రాంతి తీసుకుంటున్న పెద్దలు ,పలువురు కార్పోరేట్ సంస్థల అధిపతులు నేటి రోజుల్లో కష్టపడి పైకి వచ్చే,వచ్చిన యువకులను, రాజకీయాల్లో రాణిస్తున్న/రాణించాలని ప్రయత్నాలు చేస్తున్న యువతీ యువకులను ప్రోత్సహించి వారికి మెంటర్ లు వ్యవహరించి, వాళ్ళని ముందుకు తీసుకువస్తే అటువంటి పెద్దలు చిరస్థాయిలో వారి యొక్క పేరును లిఖించుకుంటారు, అలాగే రాజకీయ వారసులు లేని ప్రాముఖ్యం కలిగిన రాజకీయ నాయకులు, మాజీప్రజా ప్రతినిధులు కూడా కొత్తవారిని కొత్త ముందుకు తీసుకువస్తే భారతదేశంలో కొద్ది కాలంలోచట్ట సభలలో యువత ప్రాతినిధ్యం పెరిగి తదుపరి భవిష్యత్తులో మరి కొంతమంది యువత రాజకీయాల వైపు మొగ్గు చూపి రాష్టాలు మరియు దేశం కూడా అభివృద్ధి వైపు దూసుకుపోతుంది అనే దాంట్లో అతిశయోక్తి లేదు . "ఒక అభ్యర్థి యొక్క సామర్థ్యాలు వెలికి తీయాలంటే అతనికి అధికారము అవకాశం ఇచ్చి చూడాలని అమెరికా మాజీ ప్రెసిడెంట్ అబ్రహం లింకన్ చెప్పిన సూత్రం ని అనునయం చేసుకుంటూ, అభివృద్ధి చేసే దమ్మున్న యువకులను ఎన్నుకునే విధానంలో కూడా ప్రస్తుతం ఉన్న యువకులకి సామాజిక స్పృహ ఎంతవరకు ఉందనేది తెలుసుకోవడంతో పాటు యువకులందరూ కూడా స్వచ్ఛంద సంస్థలో వాలంటీర్లుగా పనిచేసిన అనుభవం కలిగి ఉంటే సామాజిక సేవకులు గా రోజువారి జీవన పరిస్థితులు సమస్యలపై అవగాహన పెంచుకొని వాటిని పరిష్కారం దిశగా అధికారులతో చర్చించి మందు కొని తీసుకెళ్తారు.

చివరిగా "ఓట్ ఫర్ బెటర్ సొసైటీ"..." ఓట్ ఫర్ బెటర్ ఇండియా" ఎంత అవసరమో.. వోట్ ఫర్ బెటర్ యూత్"...వోట్ ఫర్ రియల్ యూత్" ఓట్ ఫర్ రియల్ డెవలప్మెంట్ "...వోట్ ఫర్ యూత్ ఇండియా" అనే నానుడిని ప్రజల లో కి తీసుకెళ్లే లాగా కృషి చేద్దాం అప్పుడే మనము కలలు కన్న. నిజమైన యువ భారత్.. వికసిత్ భారత్ మన కళ్ళ ముందు ఆవిష్కరితం అవుతుంది..

# 9 మంది మావోయిస్టు పార్టీ సభ్యులు లొంగుబాటు

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 23 /అక్షరం న్యూస్ :**
నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన 09 మంది సభ్యులు ములుగు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవడం ఆదివారం జరిగింది. ములుగు జిల్లా పోలీసులు, 39 బిన్ సి ఆర్ పి ఎఫ్ అధికారులు ఆదివాసీ ప్రజల సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి, ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని (09) మంది మావోయిస్టులు ఆదివారం జిల్లా ఓఎస్డి ఎదుట లొంగిపోవడం జరిగిందని అధికారులు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. లొంగిపోయిన మావోయిస్టు సభ్యుల వివరాలు ఇలా ఉన్నాయి :

1. మడకం ఉంగ ఏ ఉంగయ్య ,తండ్రి ఊర, 32 పామేడు పి ఎస్ బీజాపూర్ జిల్లా కాంచల మీలేషియా కామెండర్ సభ్యుడు)

2. మడకం ఇడ్మి ఏ హిడ్మే తండ్రి. ఊర, 23 సం, నివాసం. ఊద్దమల్ల గ్రామం, బీజపూర్

3. పోడియం కోస ఏ కోసయ్య తండ్రి మాస, 32 సం, నివాసం. ఉదుత మల్ల గ్రామం, బీజాపూర్

4 సోడి జోగి తండ్రి సన్నాయ్య, 21 %ఎతీం% సం, నివాసం, ఉడతమల్ల, పామేడ్ పి ఎస్, బీజాపూర్ జిల్లా

5. కుంజం ఐతే తండ్రి దేవ 20 సం, నివాసం. ఉడతమల్ల గ్రామం, పామేడ్ పి ఎస్, బీజాపూర్ జిల్లా

6. సోడి బుద్ర తండ్రి లింగ, 32 సం,నివాసం. ఉడతమల్ల గ్రామం, పామేడ్ పి ఎస్, బీజాపూర్ జిల్లా
07. కుంజం కోస తండ్రి దేవ 31 సం, నివాసం. ఉడతమల్ల, పామేడ్ పి ఎస్, బీజాపూర్ జిల్లా

08, పొడియం ఐతే తండ్రి దేవ, 18 సం, నివాసం. ఉడతమల్ల, పామేడ్ పి ఎస్, బీజాపూర్ జిల్లా

09. కుంజం కోస తండ్రి హుగా, 31 సం, నివాసం. ఉడతమల్ల, పామేడ్ పి ఎస్ బీజాపూర్ జిల్లా.



ములుగు జిల్లా పోలీసులు గత నెలల చేపట్టిన చేయూత కార్యక్రమంలో ద్వారా జిల్లా ఎస్పీ శబరిష్ ఐపీఎస్ మావోయిస్టు కుటుంబ సభ్యుల తోటి నిర్వహించిన కార్యక్రమంలో పోలీసుల ఎదుట లొంగిపోవడం వలన కలిగే ప్రయోజనాలు, తద్వారా ప్రభుత్వం కల్పించే పథకాలతో లబ్ది పొందాలని కుటుంబ సభ్యులు కలిసి జీవనం గడపాలని తెలియజేశారు. లొంగిపోయి సాధారణ జీవనం గడపాలని మావోయిస్టు పార్టీ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా గాని, దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో గాని, జిల్లా ఉన్నతాధికారుల వద్ద గాని సంప్రదించాలని సూచించారు. ఈ మేరకు లొంగిపోయిన దళ సభ్యులకు జీవనోపాధి పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని ప్రతిఫలాలను అందజేయడానికి ములుగు జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కృషి చేస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు ఓఎస్డీ మహేష్ గీతే ఐపీఎస్, ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపిఎస్, సి/39 బి ఎన్ సి ఆర్ పి ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సతీష్ కుమార్, ఏటూరు నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మంగపేట ఎస్సై టీ. వీ. ఆర్ సూరి, ఏటూరు నాగారం తాజుద్దీన్ ఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.

## జేష్విక శ్రీయను ఆశీర్వదించిన..టీజీ ఐడిసి చైర్మన్ మువ్వా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ,డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 23 (అక్షరంన్యూస్)**
దమ్మపేట మండలం : నాయుడు పేట గ్రామానికి చెందిన యలమంచి ఉదయ్ కిరణ్,నవ్యశ్రీ దంపతుల పుత్రిక జేష్విక శ్రీయ అన్నప్రసన్న వేడుకలో పాల్గొని చిఃఃఎ జేష్విక శ్రీయను ఆశీర్వదించిన టీజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు , అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ , డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య ,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,గ్రామ పెద్దలు, పొంగులేటి,మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక పనులకు సహకరించొద్దు

### భద్రాద్రి మొబైల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పరశురాం

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 23/ అక్షరం న్యూస్ :**
ఇటీవల సమాజంలో సెల్ ఫోన్స్ దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నందున సెల్ ఫోన్ టెక్నీషియన్స్ ఎవరు కూడా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సహకరించొద్దని భద్రాద్రి సెల్ ఫోన్ టెక్నీషియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పరశురాం అన్నారు. ఆదివారం భద్రాచలం పట్టణంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయం వద్ద భద్రాద్రి సెల్ ఫోన్ టెక్నీషియన్ అసోసియేషన్ సభ్యుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో సెల్ఫోన్ అసోసియేషన్ సభ్యులు అధిక సంఖ్యలో సెల్ఫోన్ టెక్నీషియన్ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్ పరశురాం మాట్లాడుతూ... యూనియన్ లో ఉన్న సభ్యులందరూ సెకండ్ హ్యాండ్ ఫోన్స్ కొనేటప్పుడు అది నిజంగా కస్టమర్ ఫోనా.. లేక దొంగతనం చేసినదా అని నిర్ధారించుకోవాలని సూచించారు. తప్పనిసరిగా ఫోన్ అమ్ముతున్న వారి వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఫోన్ లాక్ తీసే సమయంలో కూడా కస్టమర్ పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే అప్పుడు యూనియన్ ఏ విధమైన సహాయ సహకారాలు అందించబోదని, యూనియన్ నుంచి బహిష్కరించడం కూడా జరుగుతుందని తెలిపారు. తదనంతరం యూనియన్ సెక్రటరీ మహేష్, అసోసియేషన్ అసిస్టెంట్ సెక్రటరీ వంశీ మాట్లాడుతూ... యూనియన్ సభ్యులందరూ కలిసిమెలిసి ఉంటూ యూనియన్ ను బలోపేతం చేయాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాపారాలను పక్కదో పట్టించకుండా ప్రతి టెక్నీషియన్ అభివృద్ధి చెందాలని అన్నారు. యూనియన్ నిబంధనలకు విరుద్ధంగా ఉండే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని



హెచ్చరించారు. తదనంతరం అసోసియేషన్ ప్రెసిడెంట్ పరశురాం ను యూనియన్ సభ్యులందరూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహాయ కోశాధికారి లక్ష్మణ్, సహాయ ప్రధాన కార్యదర్శి జాకీర్, యూనియన్ సభ్యులు పండు, నవీన్, గణేష్, పృధ్వి, సల్మాన్ ఖాన్, కాసిం, సాయి, ప్రకాష్, నాగ తదితరులు పాల్గొన్నారు.

## టీజీ సెట్ పరిక్షా కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.


**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 23/ అక్షరం న్యూస్ -**
నవభారత్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో నిర్వహించిన టీ జీ సెట్ పరీక్ష కేంద్రాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తెలంగాణ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి ప్రవేశాలకు సంబంధించి మరియు 6 ,7 ,8, 9 తరగతులకు సంబంధించి బ్యాక్ లాక్స్ కొరకు ఆదివారం పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోన్న సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, గురుకుల విద్యాలయ సంస్థల్లో ప్రవేశాల కోసం 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పరీక్ష నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్ష కేంద్రంలోని అన్ని తరగతులకు పరిశీలించి, విద్యార్థులు పరీక్ష రాసే విధానాన్ని గమనించారు.విద్యార్థులకు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని పరీక్షకు హాజరయ్యె విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రానికి 460 మంది విద్యార్థులు కేటాయించగా అందులో 444 మంది విద్యార్థులు హాజరయ్యారని అధికారులు కలెక్టర్ కు తెలిపారు.



# జేఈఈ మెయిన్స్ బి ఆర్కిటిక్ లో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థిని ప్రభంజనం

### 96.70శాతంసాధించిన శ్రీ భవ్య......!

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 23/ అక్షరం న్యూస్ : జేఈఈ మెయిన్స్ ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల విజయం పరంపర కొనసాగుతుంది. నేడు ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఆర్కిటిక్ విభాగ ఫలితాలలో భద్రాచలం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థల విద్యార్థిని శ్రీ భవ్య 96.70శాతంసాధించి జిల్లాలోనే ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో నిర్వహించిన అభినందన సభలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లైన మాగంటి శ్రీనివాస వరప్రసాద్ మాగంటి రమేష్ బాబులు మాట్లాడుతూ గతంలో ప్రకటించిన జేఈ మెయిన్స్ లో 92, 86శాతం పర్సంటేజ్ లు సాధించి జిల్లాలోనే లిటిల్ విద్యాసంస్థలు అగ్రస్థానంలో నిలిచాయని ఈరోజు ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఆర్కిటిక్ విభాగంలోనూ లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థిని అత్యధిక పర్సంటేజ్ సాధించి భద్రాచలం కీర్తి ప్రతిష్టలను పెంచిందని అన్నారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలలో ఇంటర్మీడియట్ విద్యతో పాటు ఎంసెట్ జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణను ఇస్తున్నామని ఆ ఫలితాలే నేడు విద్యార్థులు సాధిస్తున్న విజయాలని వారు స్పష్టం చేశారు. గడిచిన పదేళ్లుగా పాఠశాల విద్య లోనైన కళాశాల విద్యలోనైనా దేశ రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలోనైనా లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలదే పైచేయని అన్నారు. 96.70శాతం సాధించిన శ్రీ భవ్యాను ఈ విజయానికి తోడ్పాటు అందించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని తల్లిదండ్రులను కూడా కళాశాల ఆవరణలో అభినందించారు.



మెయిన్స్ లో వచ్చిన ఫలితాల ఉత్సాహంతో భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధిస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు

# ప్రారంభమైన స్వామి వారి బ్రహ్మోత్సవాలు







**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 23 (అక్షరం న్యూస్)**

ఓదెల మల్లన్న క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి క్షేత్రంలో ఆదివారం బ్రహ్మో త్సవాలు ఎంతో వైభవంగా ప్రారంభమయ్యాయి మొదటిరోజు సందర్భంగా ఆ క్రోధకము కృత్యుచ్ఛరణం శ్రీ మహాగణపతి పూజ గౌరీ పూజ శివ పుణ్య వచనములు నాంది సమారాధన ము రిత్విగ్యరణము అఖండ దీపస్థాపన అంకు రార్పణ హారతి మంత్ర పుష్పం తీర్థప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది ఈ సంద ర్భంగా. ఈ సందర్భంగా ఆలయ ఈవో బి సదయ్య మాట్లాడుతూఈ ఉత్సవాలు జూలై 14 వరకు నిర్వహించబడతాయని 26న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకొని ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు నిత్యోత్సవం, అనంతరం సా యంత్రం నాలుగు గంటల వరకు సామూహిక రుద్రాభిషేకం, రాత్రి రథోత్సవం, రాత్రి 11.45 గంటల నుంచి లింగోద్భవ కాలంలో మహాన్యాసపూర్వక ఏకాదశ పూర్వక రుద్రా బిషేకం, అర్చనలు, అభిషేకాలు, పూజలు నిర్వహించడం జరుగుతుందని ఆలయంలో వైభవంగా శివరాత్రి వేడుకలు నిర్వహించేం దుకు, భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని.

బ్రహ్మోత్సవాల ప్రారంభ సందర్భంగా ఆగ్రోదకము ఉచ్చారణము, మహాగణపతి పూజ, గౌరీ పూజ, తదితర పూజలు నిర్వహిస్తారు. 24న సోమవారం భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణం జరుగుతుందని అదేవిధంగా శివరాత్రి సందర్భంగా ఆలయంలో భక్తులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని భక్తుల కాలక్షేపం కోసం పలు సాంస్క తిక కార్యక్రమాలు, కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు.

# ఘనంగా మనవడి అన్నప్రాసన

**.... ఆలయానికి ముస్త్యాల రమేష్ ఉండి విరాళం**



**పెద్దపల్లి రూరల్ ఫిబ్రవరి 23 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామానికి చెందిన వేములవాడ అనుబంధ దత్తత దేవాలయం శ్రీ నాగ లింగేశ్వర ఆలయానికి కరీంనగర్ చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ముస్త్యాల రమేష్,రేవతి దంపతులు గుడిలో మనవడికి అన్నప్రసాన్న కార్యక్రమం మరియు కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సందర్భంగా దేవాలయానికి ప్రత్యేకమైన ఉండి విరాళంగా ఇచ్చారు.

# ప్రసన్న హరికృష్ణకు మా మద్దతు

**ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్- గురుదక్షణ.**



**పెద్దపల్లి, ఫిబ్రవరి 23:**

పట్టమద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రసన్న హరికృష్ణకు మా మద్దతు ఇస్తున్నట్లు ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నారమళ్ళ విజయ్ కుమార్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రసన్న హరికృష్ణను గెలిపించాలని తెలిపారు. గత ఐదు నెలలుగా మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి, రామగుండం, పెద్దపల్లి, మంథనిలోని గురువులతో సమావేశాలు నిర్వహించి, అందరి అభిప్రాయాలతో తమ మద్దతు ప్రసన్న హరికృష్ణకేనని నిర్ణయించామన్నారు. ప్రైవేట్ గురువులకు ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కల్పిస్తామని ప్రసన్న హరి కృష్ణ హామీ ఇవ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు విజయ్ కుమార్ అన్నారు. ఈనెల 27 న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేటు గురువులందరూ, ప్రసన్న హరికృష్ణకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజయ్ కుమార్ కోరారు.

# కత్తెరసాల మల్లన్న పట్నాల మహొత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఏ గోలపు సదయ్య గౌడ్



**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 23(అక్షరం న్యూస్)**

,ఓదెల మండలం కనగర్తి గ్రామంలో కత్తెరసాల మల్లన్న స్వామి పట్నాల మహొత్సవం కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా నిర్వహించి స్వామి ఆశీస్సులు తీసుకున్న బీజేపి రాష్ట్ర యువ నాయకులు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కత్తెరసాల మల్లన్న స్వామి దీవెనలతో గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్ఠైశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో,పాడి పంటలతో సువిశాలంగా ఉండాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో తూడి రాజేందర్,అవుల మల్లేశ్ యాదవ్,బండ మల్లయ్య యాదవ్, రాజు యాదవ్, కిట్టవెని కొమురయ్య యాదవ్, ఎల్లయ్య యాదవ్, గోగురి ఐలయ్య యాదవ్, బండ శ్రీనివాస్ యాదవ్ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ఆర్టిఐ కార్యకర్త రాజలింగమూర్తి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం

**- ఇలాంటి సంఘటనను సీబీసిఐడి తో విచారణ జరిపించాలి, దోషులను కఠినంగా శిక్షించాలి**

**-ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర కార్యదర్శి ఓడేటి చంద్రశేఖర్ మండల అధ్యక్షులు సందేలా శ్రీనివాస్**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 23 అక్షరం న్యూస్:** ఆర్టిఐ కార్యకర్త నాగవెల్లి రాజలింగమూర్తి హత్యను జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఆదివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఒడేటీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ దారుణానికి పాల్పడిన నిందితులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని భూపాలపల్లి ఎస్పిని కోరారు. ఈ హత్యకాండను సిబిసిఐడితో విచారణ చేయించి ఈ దారుణానికి సంబంధం ఉన్న ప్రత్యక్ష, పరోక్ష కారకులను వెంటనే తేల్చాలని వారు విజ్ఞప్తి చేశారు. పోలీస్ శాఖలో నిందితులను గుర్తించడానికి ఎంతో టెక్నాలజీ ఉందని జాప్యం చేయడానికి వీలు లేదని వారు అన్నారు. మేడిగడ్డతో పాటు పలు ప్రభుత్వ భూముల విషయాల్లో పలు పిటిషన్లు వేయడం, పలు భూసమస్యలకు సంబంధించిన వివాదాల్లో అతను కీలకంగా వ్యవహరించిన దరిమిలా ఆయనను హత్య చేయడం పలు అనుమానాలకు తావిస్తు ందని వారు పేర్కొన్నారు. అవినీతి, అక్రమా ర్కులు దాడులను, హత్యలను ప్రోత్సహించడం వల్లనే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని వారు అన్నారు. మనిషిని చంపడం, దాడులు చేయడం అనేది ఇది మంచి సంస్కృతి కాదని ఇలాంటి విషయాల్లో రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. దోషులు ఏ స్థాయిలో ఉన్న కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల అధ్యక్షులు సందెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే

# నాపై కుట్రలు చేస్తున్నారు



**జై తెలంగాణ అని నినాదించేది నేనొక్కడినే**

**ఎమ్మెల్సీ అభ్యర్థులు విద్యావేత్తలు కాదు విద్యా వ్యాపారవేత్తలు**

**317 జివో ఉద్యోగులకు శాపంగా మారింది**

**ఎన్నికల నిబంధనలపై హైకోర్టును ఆశ్రయిస్తే విచారణకు ఆదేశించారు**

**పట్టుభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్**

**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 23 అక్షరం న్యూస్**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులందరూ డబ్బుల కట్టలతో టికెట్ తెచ్చుకున్నవారే అని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి ఓటు వేసిన వేసిన కాంగ్రెస్ ఖాతలోకే పోతుందని పట్టభద్రులు మోసపోవద్దని హెచ్చరించారు పట్టుభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్, పెద్దపల్లి జిల్లాలోని ఆర్కే గార్డెన్ లో మాజీ మేయర్ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి సర్ధార్ రవీందర్ సింగ్ మీడియా సమావేశం నిర్వహించారు వారు మాట్లాడుతూ కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో తనపై కుట్రలు జరిగాయంటూ మాజీ మేయర్ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్ధార్ రవీందర్ సింగ్ పేర్కొన్నారు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారని హైకోర్టును ఆశ్రయిస్తే విచారణకు ఆదేశించారని తెలిపారుతెలంగాణ ఉద్యమకరుడిగా అరెస్టులకు అదరకుండ బెదిరింపులకు బెదరకుండా ఇన్నేళ్లుగా ప్రజాక్షేత్రంలో అండగా నేనున్నని గుర్తుచేశారు పోటీ చేసే అభ్యర్థులు ఎవరైనా మీసమస్యలు పట్టించుకున్నారా అని ప్రశ్నించారు కాంగ్రెస్ ఎమ్మెల్యే లు మంత్రులు కలిసి ప్రసన్న హరికృష్ణ బీఆర్ఎస్ పార్టీలో చేరమని పంపించారని తనకు బీఫాం రాకుండా కుట్రలు చేసింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు నాలుగు నెలల క్రితమే మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసన్న హరికృష్ణ కు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వదని చెప్పిన వీడియో వైరల్ గా మారిందని అన్నారు కాంగ్రెస్ పార్టీతో ప్రసన్న హరికృష్ణకి ముందునుంచే సంబంధాలు ఉన్నాయని వెల్లడించారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు విద్య వ్యాపారం పుస్తకాల వ్యాప్తర స్వలాభం కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని ఆయన అన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న నాయకులు మీకోసం ఏనాడైనా ధర్నాలు రాస్తారోకోలు దీక్షలు నిరసనలు చేశారా అంటూ ప్రశ్నించారు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ప్రజల ఆశీర్వాదంతో నేను పోటీ చేసిన ప్రతి ఎన్నికలలో విజయం సాధించానని గుర్తుచేశారు నాపై అక్రమంగా కుట్రలు చేస్తున్నారని నామినేషన్ వేసే సమయంలో కూడా మా వాహనాలను అడ్డగించి మంత్రుల వాహనాలను లోపలికి అనుమతించడం పట్ల ఫిర్యాదు చేస్తే ఎన్నికల నిబంధనలు పాటించని వారిపై ఇంకా చర్యలు తీసుకోవడం లేదని అన్నారు కేవలం తన పేరు సీరియల్ నెంబర్ లో ముందు వరుసలో రావాలని కుట్రలు చేసి నరేందర్ రెడ్డి పేరును అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిగా మార్పులు చేసి అన్యాయం చేశారని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు ఎమ్మెల్సీ ఓటరు వివరాలు బహిర్గతం చేస్తున్నారని పూర్తి ఆధారాలతో బట్టబయలు చేశారని కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఓటరు వివరాలను బహిర్గతం చేసే 'వివిఎన్ఆర్ ఎమ్మెల్సీ డాట్ కాం, అనధికార వెబ్సైట్పై భారత ఎన్నికల సంఘం కు ఫిర్యాదు చేశానని చెప్పారు.భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల ఆర్టికల్ 21 ప్రకారం గోప్యతా చట్టాలు మరియు ఎన్నికల డేటా భద్రతను తీవ్రంగా ఉల్లంఘించడాన్ని డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ వివిఎన్ఆర్ ఎమ్మెల్సీ డాట్ కాం, అనే వెబ్సైట్ వారి పేరు మరియు మొబైల్ నంబర్ని ఉపయోగించి గ్రాడ్యుయేట్ ఓటరు వివరాలను వెతకడానికి వినియోగదారులను చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తుందని అన్నారు ఎన్నికల కమిషన్ వద్ద ఉన్న పూర్తి ఓటరు వివరాలు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి వెబ్సైట్ లో ఏలా పొందుపరచారని ప్రశ్నించారు ప్రభుత్వం ఎన్నికల కమిషన్ రాజ్యాంగ నిబంధలను పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు ఓటరు జాబితా ను అధికారులు ఏ విధంగా అనధికార వెబ్సైట్ కు అందించారో వివరించాలని ధ్వజమెత్తారు ఇది సున్నితమైన ఓటరు వివరాలను బహిర్గతం చేస్తుందని గుర్తింపు చౌర్యం ఎన్నికల మోసం మరియు రాజకీయ ప్రయోజనాన్ని దుర్వినియోగం చేసే ప్రమాదానికి దారి తీస్తుందని మండిపడ్డారు ఈ వెబ్సైట్ మహిళా ఓటర్ల వ్యక్తిగత సమాచారాన్ని వారి వయస్సు మొబైల్ నంబర్ చిరునామా మరియు వృత్తితో పాటు తప్పుడు వ్యక్తుల చేతిలోకి వస్తే విషాదకరమైన పరిణామాలను కలిగి ఉంటుంది వెబ్సైట్ ఈసిఐ లేదా సీఈఓ తెలంగాణ నుండి ఎటువంటి అధికారిక ప్రమాణీకరణ లేదా అధికారాన్ని పేర్కొనలేదని అన్నారు ఇవి గాంధి భవన్ ఎన్నికల లేక భారతీయ ఎన్నికల కమిషన్ నిర్వహించే ఎన్నికల అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు అధికారుల ప్రమేయం వల్లే ఓటరు జాబితా వివరాలు లిక్ అయ్యిందని పేర్కొన్నారు లంచం తీసుకొని వ్యవహిస్తున్న అధికారులు గాంధి భవన్ లో కుర్చీ వేసుకొని కూర్చొని ఎన్నికల జరపండి అంటూ మండిపడ్డారు ఇలాంటి అక్రమాలు అన్యాయాలు చేసేవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని చెప్పారు ఎన్ని సార్లు కేసులు పెట్టిన ఫిర్యాదులు చేసిన పట్టించుకోని ఎన్నికల కమిషనర్ అధికారిని వెంటనే మార్చాలని కోరారు వివిఎన్ఆర్ ఎమ్మెల్సీ డాట్ కాం, యొక్క చట్టబద్ధతను పరిశోధించండి మరియు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవలని అన్నారు ఓటర్ల గోప్యతను కాపాడేందుకు మరియు ఎన్నికల సమగ్రతను కాపాడేందుకు చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ విషయంపై సత్వర విచారణ జరిపించి క్రిమినల్ కేసులు పెట్టాలని కోరుతున్నా ఇంకా స్పందించలేదని అన్నారు ప్రభుత్వ ప్రిన్సిపాల్ ఉద్యోగులు కలిసి ఒక ప్రైవేట్ ఇన్స్టిట్యూట్ విన్నర్ పబ్లికేషన్స్ ను పెట్టుకొని విద్యను అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని వీళ్లంతా బడి దొంగలు పిల్లలకు పాఠాలు చెప్పకుండా ప్రసన్న హరికృష్ణ గారు బడి దొంగగా సొమ్ము చేసుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని ఆరోపించారు విద్యావంతులనీ చెప్పుకుంటూ పోటీ చేస్తున్నవారు విద్యావేత్తలు కాదని విద్య వ్యాపారవేత్తలు అని అన్నారు నేను విద్యార్థి దశ నుంచే ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొని మేయర్ గా రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ గా అనేక పథకాలకు శ్రీకరం చుట్టనని పేర్కొన్నారు ఒకరూపాయికే అనేక అభివృద్ధి పథకాలకు పెద్దపీట వేశామని అన్నారు కుటుంబంలో పెద్దదిక్కు మృతి చెందితే దహన సంస్కారాలకు ఆర్థిక ఇబ్బందులు గురికావడం చూసి దేశంలోనే ఎక్కడలేని విధంగా కేవలం ఒక్క రూపాయికే అంత్యక్రియల అంతిమ యాత్ర పథకానికి శ్రీకారం చుట్టనని పేర్కొన్నారు రాత్రి బట్టలు తెల్లబట్టలు రాజకీయాలకు రాలేదని అని నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ కోసమే తన జీవితాన్ని దారపోసానని అన్నారు ఉద్యోగానికి రాజీనామా చేస్తే ఎన్నికల్లో పోటీ చేసే అవసరం ఏముంది ఇన్నేళ్లుగా అభ్యర్థులకు ప్రజాసేవ గుర్తులేదా అని మండిపడ్డారు కరోనా సమయంలో ఏ ఒక్క నాయకుడు మీకు సహాయం చేశారా అన్నారు ఇప్పుడే మీకు గుర్తుకు వచ్చారా అని అన్నారు నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ఉండే నేతలకు మండలిలో అవకాశం ఇస్తే ప్రశ్నించే గొంతుకనై గళమెత్తి పట్టభద్రుల హక్కుల కోసం పోరాడుతానని భరోసా ఇచ్చారు 317 జీవో ఉద్యోగులకు శాపంగా మారిందని వారికి అండగా నిలిచి రద్దు కోసం పోరాడుతానని అన్నారు ప్రైవేట్ టీచర్లకు శ్రమ దోపిడి కాకుండా పూర్తి 12 నెలల జీతాన్ని అందించేలా పీఎఫ్ పొందుపరిచేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ప్రతిఒక్క పట్టభద్రులకు కేవలం ఒక రూపాయికే తోనే ఐదు లక్షల ఇన్సూరెన్స్ బీమా పథకాన్ని స్వయంగా అందజేస్తున్న అని హామీ ఇచ్చారు.కేవలం ఎన్నికల పేరుతో పట్టభద్రులను మభ్య పెట్టి మోసం చేస్తారు అని హెచ్చరించారు రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బ్యాలెట్ నెంబర్ 11 పై తనకు మొదటి ప్రాధాన్యత (1) ఓటును వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈసమావేశంలో ఆల్ ఇండియా ఫార్వర్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది తేజ్ దీప్ రెడ్డి కోమటిరెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు దాసరి ఉష ఉప్పు రాజ్ కుమార్ పెంచాల శ్రీధర్ బెక్కం ప్రశాంత్ గొట్టం మహేష్ రాజు యాదవ్, పల్లె మధు మెట్టు సమ్మయ్య సలేంద్ర శ్రీనివాస్ ఈదునూరి జైపాల్ లవన్ కుమార్ లతో పాటు విద్యార్థి ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

### షేక్ సైజులు కి తల్లాడ సిపిఎం పార్టీ

# ఘన నివాళి..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/తల్లాడ 23 (అక్షరంన్యూస్)**

ఆదివారం తల్లాడ మండల గ్రామస్తులు షేక్ సైజులు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు ఆదివారం ఉదయం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ తాత భాస్కర రావు, డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి తల్లాడ మండల కార్యదర్శి రామలింగేశ్వర రావు, గ్రామ సిపిఎం పార్టీ నాయకులు కొమ్మినేని ఆదినారాయణ ఆదూరి పెద్ద వెంకటి కంచి పోగు ముత్తయ్య ఆదూరి యాకోబు ఆరూరి కృష్ణ వడ్డే రమేష్ బాబు బస్వాపురం సీనియర్ నాయకులు సూరంపల్లి గోపాల్ రావు తదితరులు ఆయన మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో


# కుటుంబానికి ఆర్థిక సాయం..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 23 (అక్షరంన్యూస్)**

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కొండ కుడిమ గ్రామానికి చెందిన కనకాంబరం అనారోగ్యంతో మృతి చెందాడు చనిపోయిన ఆయన కుటుంబంలో నిత్యవసర సరుకులు లేక ఇబ్బంది పడుతున్నఆర్థిక స్తోమత లేని కుటుంబానికి సరుకులు నిమిత్తం 3000 రూపాయలను లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా ఆదివారం ఆమెకుటుంబానికి అందించవలసిందిగా దివ్యాంగురాలు అంజలి ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు కోశాధికారి మరికంటి రాంగోపాల్ గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ లయన్స్ సభ్యులు చింతోజు నాగేశ్వరరావు ఏపూరి రాజారావు రంగ సత్యనారాయణ పులి. కృష్ణార్జునరావు మాదినేని సునీత తదితరులు పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న సుజాత అభిమానులు...



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 23 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత శంకర్ ద్వితీయ కుమారుని నిశ్చయ తాంబూల వేడుక సిద్దిపేటలో జరిగింది. ఈ కార్యక్రమంలో కల్వ సుజాత అభిమాన సంఘం నాయకులు పాల్గొన్నారు. వైరా ఆర్యవైశ్య నాయకులు గ్రంధి ప్రవీణ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కోణతం ఉమా శంకర్ వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి గొండేల రవికుమార్ బండారు కృష్ణారావు పాల్గొని ఆశీర్వదించారు.

# రోడ్డు కాంట్రాక్టర్ భాధ్యతా రాహిత్యం..

### ఆర్ - బి అధికారుల నిర్లక్ష్యం ..

### ప్రజల ప్రాణాలతో చెలగాటం ..వైరా మాజీ ఎంపీపీ బొంతు సమత

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 23 (అక్షరంన్యూస్)**



వైరా:- వైరా మధిర రోడ్డు విస్తరణ పనులు వైరా రింగ్ రోడ్డు నుంచి సోమవరం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే వరకు చేస్తున్న కాంట్రాక్టర్ భాధ్యతా రాహిత్యం మరియు ఆర్ %డ% బి అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోయే ప్రమాదం దాపురించిందని వైరా మాజీ ఎంపీపీ బొంతు సమత అన్నారు. వైరా గురుకుల పాఠశాల నుంచి ఇందిరమ్మ కాలనీ వరకు ఇరువైపులా గృహాలు, షాపులో ప్రజలు ఉంటే పరిస్థితి లేదు అన్నారు, పలువురు అనారోగ్యం కు గురి అవుతూ ఆసుపత్రులు చుట్టూ తిరుగుతున్నారు అని అన్నారు, కనీసం భోజనం వండుకునే అవకాశం లేదు, మట్టి,గ్రావేలు పనులు జరిగేటప్పుడు ట్యాంకర్ల ద్వారా నీరు చల్లాలి కానీ వారాలు తరబడి అలా చేయడం లేదు, రోడ్డు పైన ఏర్పడిన గతుకులు మూలం గా వాహనదారులు ప్రయాణం చేసే పరిస్థితి లేదు అన్నారు, లారీ, బస్సు, కారులు వేగం గా వెళ్తుంటే కంకర రాళ్ళు రోడ్డు మీద ప్రయాణం చేసే వారితోపాటు ఇళ్ళ లో ఉన్న వారికి తగిలి గాయాలు పాలు అవుతున్నారు అని అన్నారు రోడ్డు విస్తరణ పనులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలి అని బొంతు సమత డిమాండ్ చేశారు.

# బిఆర్ఎస్ వలె కాంగ్రెస్కు సైతం అధోగతే బత్తుల సోమయ్య ..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 23 (అక్షరంన్యూస్)**

బి ఆర్ ఎస్ వలె కాంగ్రెస్కు సైతం అధోగతే బత్తుల సోమయ్య ..తెలంగాణ ప్రజల ఆకాంక్ష , ఉద్యమకారుల త్యాగాలు , బలిదానాల పునాదులపై ఏ ర్పడ్డ తెలంగాణ రాష్ట్రం .... మీ గురు తెలంగాణ గా ఉంటే దానిని అప్పుల తెలం గాణగా మార్చడమే కాకుండా తెలంగాణ ద్రోహులను అందలమెక్కించి , ఒక నియంతగా అప్రజా స్వామీక ధోరణిలో సాగిన. టిఆర్ఎస్ పరిపాలన ను వ్యతిరేకించిన తెలంగాణ ఉద్యమకారులు , ప్రజాస్వామ్య కవాదులు , సామాన్య ప్రజలు టిఆర్ఎస్కు అదో గతి పట్టించి , మేనిఫెస్టోలో పలు హామీలు గుప్పించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి 15 మాసాలు దాటిన పూర్తిస్థాయిలో హామీల అమలుకు ప్రయత్నాలు చేయకపోవడం దారుణమన్నారు. టిఆర్ఎస్ వలె కాంగ్రెస్ పార్టీ కూడా కాలయాపనతో హామీల అమలుపట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తే టిఆర్ఎస్ పల్లె కాంగ్రెస్ పార్టీ కూడా అధోగతి పాలు కావడం ఖాయం అన్నారు. గత ఎన్నికలలో తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి ఎంతో కృషి చేస్తే .... నేడు ఆ హామీలు అమలు కోసం యాచించాల్సిన పరిస్థితిని కల్పించడం అంటే ఎంతటి నిర్లక్ష్యం ? కేవలం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పచ్చ జెండా ఉప్పటం వెనుక దశాబ్దాలుగా కొనసాగిన ఉద్యమాలు, పోరాటాలు ,కొన్ని వందల మంది ఆత్మబలిదానాలు ,కోట్లాదిమంది ఆకాంక్షలు... ఉన్నాయనే విషయం ను విషయమును విస్మరిస్తే అది ఓటమికి కారణమవుతున్న అంశాన్ని టిఆర్ఎస్ ఉదంతం స్పష్టం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ దాని నుండి గుణపాఠం నెరువ క పోవడం.... ఆత్మహత్య సదృశ్యానికి దారితీస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానంతో సహా తెలంగాణ ముఖ్యమంత్రి , మంత్రులు గత ఎన్నికలలో తమ మేనిఫెస్టోలలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు ఏంటని ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలని కోరారు. ఇప్పటికీ సమయం మించి పోలేదని ... తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడమే కాకుండా వారికి ఇస్తామన్న 250 గజాల స్థలాలను , పెన్షన్లను పంపిణీ చేసేందుకు వెంటనే కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటుకు , అదేవిధంగా దీనిపై టైం బాండ్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికలు , త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి విజయతీరాలు చేరవేయాలంటే ఉద్యమకారులతోపాటు ఇతర వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ యుద్ధ ప్రతిపాదికన అమలు చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమం సాగిన దానికి కారణం కేవలం భౌతిక తెలంగాణ మాత్రం కాదని అది ఒక సామాజిక తెలంగాణ కల.

ఆ సామాజిక తెలంగాణ ఏర్పాటు కోసమే సకలజనులు ఉద్యమంలో పాలుపంచుకున్నారని ఉద్యమ ఫలితాలు కూడా వారికి దక్కాలని , తెలంగాణ ద్రోహులకు ఎంత మాత్రం కాదని తెలిపారు. టిఆర్ఎస్ వలె కాంగ్రెస్ పార్టీ కూడా ప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తూ వెళ్తే ...తగ్గిన ఫలితం అనుభవించక తప్పదు అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు బి అమలు అంశంపై గత 15 మాసాలుగా ఎలాంటి కార్యాచరణ ప్రారంభించకపోవడంపై తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ... ఆందోళన కార్యక్రమాలకు తెలంగాణ ఉద్యమకారులు శ్రీకారం చుట్టే పరిస్థితిని కల్పించక పోవడమే కాంగ్రెస్ పార్టీకి మంచిదని హితవు పలికారు.

# కృష్ణా జలాల వివాదం సత్వరమే పరిష్కరించాలి..

### సాగర్ ఆయకట్టు నీటి సరఫరా లో వార బంధీ సడలించాలి..

### చెరువులు కుంటలు, నింపాలి ..

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/వైరా 23 (అక్షరంన్యూస్)**

ఖమ్మం:-కృష్ణా జలాల వివాదం సత్వరమే పరిష్కరించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం ఖమ్మం సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశం లో బొంతు రాంబాబు మాట్లాడుతూ కృష్ణా బెసిన్ లో శ్రీశైలం, నాగార్జునసాగర్ నీటి కేటాయింపులు పై ఏర్పడిన వివాదం ఉభయ తెలుగు రాష్ట్రాలు సామరస్య పూర్వకంగా పరిష్కారం చేసుకోవాలని అలాకాకుండా కేంద్ర జోక్యం సమస్య మరింత జటిలం అవుతుంది అని అన్నారు. ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు నీటి సరఫరా లో వార బంధీ సడలించి రెండు వారాలు నీరు సరఫరా, ఒక్క వారం నిలుపుదల పద్ధతి అనుసరించాలని బిబిసి, కల్లూరు మేజర్ల క్రింద చివరి ఆయకట్టు పంటలకు సాగునీరు అందక ఎండిపోయే ప్రమాదం ఉందని అన్నారు, చెరువులు కుంటలు బావులు లో నీరు తగ్గి రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని ఖమ్మం జిల్లాలో ఉన్న చెరువులు కుంటలు సాగర్ జలాల తో నింపాలని కోరారు , సాగు నీరు ఇబ్బందులు పెరుగుతున్న నేపథ్యంలో రైతులు కూడా నీరు వృధా కాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లా లో ధాన్యం బోనస్ పెండింగ్ లో ఉన్న 65 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, రైతు భరోసా ప్రభుత్వం మూడు ఎకరాల వరుకు రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేశాం అని ప్రకటన చేసింది కానీ వందలాది మంది రైతులు జమ కాలేదు అని వ్యవసాయ అధికారులు, బ్యాంకు లో చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు అని అన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్, ఎస్ కె మీరా, దుగ్గి కృష్ణ,బిక్కసాని గంగాధర్, శీలం సత్యనారాయణ రెడ్డి , మల్లెంపాటి రామారావు, బాణాల శ్రీనివాసరావు,కుసుపూడి మధు పాల్గొన్నారు.

# సమాజ వికాసానికి సాహిత్యం దోహదం..

### ఉదయసాహితి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గౌరవాధ్యక్షులు దాస్యం సేనాధిపతి..

### కవులకు కవితా భూషణ, కవితా విభూషణ, సహస్ర కవితా స్ఫూర్తి అవార్డుల ప్రదానం..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 23 (అక్షరంన్యూస్)**

సమాజ వికాసానికి సాహిత్యం దోహదం చేస్తుందని ఉదయ సాహితి తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు, ప్రముఖ కవి, రచయిత దాస్యం సేనాధిపతి పేర్కొన్నారు. ఖమ్మంలోని బోడేపూడి విజ్ఞాన కేంద్రంలో ఉదయసాహితి(సాహిత్య వికాస వేదిక) తెలంగాణ రాష్ట్ర సర్వ సభ్య సమావేశం ఆదివారం జరిగింది. సంస్థ రాష్ట్ర అధ్యక్షులు శ్రీదాస్యం లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో దాస్యం సేనాధిపతి ప్రసంగించారు. సమాజ మార్పును కోరే రచనలు రావాలన్నారు. అందుకు ఉదయ సాహితి వేదికగా నిలిచిందన్నారు. అనంతరం నగునూరి రాజన్న కలం నుండి జాలువారిన వెలుగు పూలు(హైకూలు) పుస్తకాన్ని, య్నర్రాబత్తిన మునీంద్ర రాసిన 'కలల కావడి' కవితా సంపుటిని అతిథులు ఆవిష్కరించారు. తొలుత ముఖ్య అతిథి భోగోజు ఉపేందర్‌రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వురిమళ్ల సునంద కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. వైభవంగా నేటి కవిత 5వ ఆత్మీయ సమ్మేళనం ఉదయసాహితి సంస్థ అంతర్జాల వేదికగా నిర్వహిస్తున్న నేటి కవిత ఐదవ ఆత్మీయ సమ్మేళనం వైభవంగా జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నేటికవిత సమూహ సభ్యులు ఈ సమ్మేళనానికి హాజరయ్యారు. వీరిలో అర్హులైన కవులకు కవితా భూషణ, కవితా విభూషణ, సహస్ర కవితా స్ఫూర్తి అవార్డులను ప్రదానం చేశారు. కవులంతా తమ సాహిత్య ప్రస్తానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రులు వెంకటలక్ష్మీ, బత్తిన గీతాకుమారి, అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్, ప్రముఖ రచయిత్రి తాళ్లూరి లక్ష్మీ, ఉదయ సాహితీ సభ్యులు రమాదేవి కులకర్ణి, మూర్తి శ్రీదేవి, తులసి వెంకటరమణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న...

## కోరం కనకయ్య, మేకల మల్లి బాబు యాదవ్



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 23 (అక్షరంన్యూస్)**

కామేపల్లి మండల కేంద్రం లోని రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలో గల కమాన్ కుంట వద్ద సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు ఘనంగా ముగిశాయి. లంబాడ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంతు సేవాలాల్ మహారాజ్ యొక్క మార్గం నేటి సమాజానికి ఆదర్శమని, చిన్నతనం నుండి ధర్మంతో ప్రవర్తించడం, మూఢ విశ్వాసాలను, హింసను వ్యతిరేకించడం, తప్పు చేస్తే ఎలాంటి వారినైనా ఎదిరించాలని నిరూపించి తన దైవభక్తితో సాక్షాత్తు దేవతను ప్రసన్నం చేసుకోవడం, చాలా గొప్ప విషయమని, బాల్యంలో ఎన్ని అవమానాలు కష్టాలు ఎదురైనప్పటికీ, తన జాతి కోసం అహర్నిశలు పోరాటం చేసిన మహా వ్యక్తి అని, అందుకే మనమంతా ఈరోజు సంతు సేవాలాల్ మహారాజ్ ను దాదాపు మూడు శతాబ్దాలు అయినప్పటికీ ఈనాటి వరకు కూడా ఒక దైవంగా భావించి వేడుకలు జరుపుకుంటు న్నామని సంతోషం వ్యక్తపరిచారు. సేవాలాల్ మహారాజ్ ఆలయానికి స్థలాన్ని దానం ఇచ్చిన దాత వీరబోయిన మదార్ దంపతులను అభినందించారు. మండల కాంగ్రెస్



అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్ మాజీ ఎంపీపీ మాలోత్ సరిరామ్ నాయక్, గుజ్జర్లపూడి రాంబాబు, బానోత్ సుజాత, అజ్మీర సుశీల భాయ్ కార్యక్రమ నిర్వాహకులు ఆంగోత్ రమేష్ సాధు, జరపల రామారావు అజ్మీర రాందాస్ భూక్య శ్రీను అజ్మీర హరి బాదావత్ శ్రీను అజ్మీర రాజు భూక్యా సుమన్, అజ్మీర్ అర్జున్ అజ్మీర్ బన్సీ, అజ్మీర లక్ష్మణ్ రమేష్ అజ్మీర బద్రు, పూజారులు గుగులోతు బిచ్చ మరియు లంబాడ గిరిజన సంఘం నాయకులు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# రాత్రికి రాత్రే పట్టా భూమి అక్రమ రిజిస్ట్రేషన్..?

**పాస్ బుక్ ఉంది ఆపై కోర్టు ఆర్డర్ ఉంది అయినా అధికారులు అడ్డదారిలో రిజిస్ట్రేషన్..?**
**అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డాగా ఖమ్మం రూరల్ తహసిల్దార్ కార్యాలయం**
**విలేకరుల సమావేశంలో గోడు వెళ్లబోసుకున్న బాధితులు**




**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 23 (అక్షరంన్యూస్)**
తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూమికి పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉండి బంధువులకు కౌలుకి ఇస్తే అడ్డదారిలో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి రియల్ ఎస్టేట్ వ్యాపారికి ఖమ్మం రూరల్ తహసిల్దార్ కార్యాలయంలో రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ చేయించారని ఖమ్మం రూరల్ మండలం ఆర్ఎంపిల గ్రామానికి చెందిన పావురాల కృష్ణ, భార్య శ్రీదేవి ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఆరెంపల గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 169/ఇ/5 లో గల 1:26 ఎకరాల భూమిని తండ్రి వారసత్వంగా పొందానని తెలిపాడు. అట్టి భూమిని బంధువులైన బొడ్డు వెంకమ్మ ఆమె కొడుకు నాగేశ్వరావులకు కౌలుకి ఇచ్చామన్నారు. మేము జీవనోపాధికై వెళ్లి పాల్వంచలో ఉంటున్నామన్నారు. అదే అదునుగా చూసి 18 కుంటల భూమిని బొడ్డు వెంకమ్మ అక్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేయించుకొని మిగతా 1:08 కుంటల భూమిని కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారి జాడా దుర్గాప్రసాద్ కు ఖమ్మం రూరల్ తహసీల్దార్, ఆర్ఐ ఫిబ్రవరి 6, 2025న రాత్రికి రాత్రే ఉన్న సర్వే నెంబర్ కు బై నెంబర్ తో అక్రమ రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. ఈ వ్యవహారం ముందే తెలిసి కోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్స్ ను తీసుకువచ్చి తహశీల్దార్, ఆర్ఐ లకు వాట్సాప్ ద్వారా, స్వయంగా ఇచ్చినా రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన తీరును తహసీల్దార్ ను అడిగిన సందర్భంలో పరుష పదజాలంతో దూషించాడని ఆరోపించారు. ఇట్టి విషయంపై ఉన్నతాధికారులు విచారణ చేసి కోర్టు ఆదేశాలను పాటించని ఖమ్మం రూరల్ తహసిల్దార్ పై చర్యలు తీసుకొని మా భూమిని మాకు అప్పగించాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో పావురాల శ్రీనివాస్, పావురాల నాగమణి, పావురాల రమేష్ పాల్గొన్నారు.

# నేడు వైరాలో రైతు సంఘం సమావేశం..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/వైరా 23 (అక్షరంన్యూస్)**
తెలంగాణ రైతు సంఘం జిల్లా మహాసభలు వైరాలో జరగనున్నాయి .ఈ నేపథ్యంలో సన్నాహక సమావేశం సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు కమ్మవారి కల్యాణ మండపంలో జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దొండపాటి రమేష్ కొండపర్తి గోవిందరావు తెలిపారు. ఈ సమావేశంలో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు .ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు ,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తదితరులు పాల్గొంటారు అని తెలిపారు.

# శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం..

## వందలాదిమంది భక్తులతో ఆలయం కిటకిట.. మహా అన్నదాన కార్యక్రమం..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 23 (అక్షరంన్యూస్)**
కళ్యాణం కమనీయం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం వైభోగం సీతా సమేత శ్రీరాముడి కళ్యాణం కమనీయంగా జరిగింది.స్వస్థ శ్రీ చాంద్రమానేన క్రోధినామ సంవత్సర మాఘమాసం దశమి లగ్నంలో లగ్నం దైవ సుహూర్తమున అర్చకులు ఆదిత్యశర్మ ఆధ్వర్యంలో అత్యంత వేదమంత్రోచ్ఛ ప్రవచనాలతో వైరా చెరువు గట్టు అలుగులు వద్ద శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభోవ పే తంగా జరిగింది ఈ వేడుకను వందలాది మంది భక్తులు కనులారాతిలకించిపునీతులయ్యారు ఉదయం 7:30 నుండి పంచామృతములతో అభిషేకాలు అష్టోత్తర పూజా కార్యక్రమాలు 9 గంటలకు హనుమాన్ చాలీసా భజన కార్యక్రమం నిర్వహించారు అనంతరం 12 గంటలకు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులు చావా శ్రీనివాసరావు చింత నిప్పు వెంకటయ్య లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ సాయిబాబా మందిర కమిటీ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్ ప్రారంభించి భక్త మహాశయులకు కళ్యాణ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అన్నప్రసాద కార్యక్రమానికి వందలాది మంది భక్తులు పాల్గొన్నారు అత్యంత వైభవపీతంగా జరిగిన ఈ కళ్యాణ వేడుకలకు మండలంలోని నలుమూలల నుండి వందలాది మంది భక్తులు తరలివచ్చి శ్రీ సీతారాముల కళ్యాణాన్ని తిలకించారు తమ కోర్కెలను తీర్చాలని వేడుకున్నారు దేవాలయ కమిటీ సభ్యులు చింత నిప్పు వెంకటయ్య చెరుకూరి శ్రీనివాసరావు మన్నేపల్లి ప్రదీప్ మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. పాత బస్టాండ్ కొత్త బస్టాండ్ నుండి భక్తులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో కొత్త వెంకటేశ్వరరావు శారదా దంపతులు వనమా చిన్ని దంపతులు మిట్టపల్లి వెంకటరమణ దంపతులు మిట్టపల్లి శివ నాగభూషణం దంపతులు ఏలూరు వెంకటేశ్వరరావు దంపతులు పైడిపల్లి జగన్మోహన్రావు శ్రావణి దంపతులు ఏలూరి నరసింహారావు దంపతులు రాష్ట్ర మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ మాజీ ఎంపీపీ కట్టా కృష్ణర్జునరావు మాజీ మార్కెట్ చైర్మన్లు శ్రీరామనేని రామస్వామి షేక్ సొందు సాహెబ్ నిర్వాహకులు ఊరుకొండ వెంకటేశ్వరరావు కొత్తూరు రమణ సూర్యదేవర శ్రీధర్ మన్నేపల్లి ప్రదీప్ తాళ్లపల్లి కృష్ణ వాసిరెడ్డి రమేష్ పరుచూరి రాము డివిఎస్ నారాయణ ఏపూరి రాజారావు పులి కృష్ణార్జునరావు వై బుచ్చి రామారావు గజ్జల కృష్ణమూర్తి పిల్లల మర్రి శ్రీకాంత్ మిట్టపల్లి నరసింహారావు తన్నీరు కృష్ణవేణి శేషు కుమారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తిలకించారు.





# నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**-స్టేట్ ట్రేడ్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 23 అక్షరం న్యూస్:**
ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో ఉన్న వూటుకూరు నరేందర్ రెడ్డిని ఈనెల 27న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్సీగా ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండల కేంద్రంలోని ఐఎన్టీయూసీ శ్రీపాద భవన్ కార్యాలయంలో రామగిరి మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు రొడ్డ బాపన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నరేందర్ రెడ్డి విద్యాసంస్థలు నెలకొల్పి గత 35 సంవత్సరాలుగా లక్షలాది మంది విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, లాయర్లుగా, తయారు చేశాడని తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి దశా దిశగా నిలుస్తున్నాడని తెలిపారు. అలాగే నిస్వార్థంగా, నిబద్ధతతో, విధేయతతో, సమిష్టి కృషితో, విశిష్టంగా సమాజం గర్వించే విధంగా అంకితభావంతో పటిష్టమైన ప్రణాళికతో విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి ఆశయంగా చదువుల ఒడిలో విజయ పరంపరం కొనసాగిస్తూ, ఆదర్శంగా నిలుస్తూ ఎంతోమంది పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందజేస్తూ, సమాజ సేవకులుగా గుర్తింపు పొందుతున్నారని ఆయన అన్నారు. అలాగే ప్రస్తుతం విద్యాసంస్థలలో సుమారు 5,వేల కుటుంబాలు ప్రత్యక్షంగాను 2 వేల కుటుంబాలు పరోక్షంగాను ఉపాధి పొందుతున్నాయన్నారు. 50వేల పైచిలుక విద్యార్థులు విద్యను అభ్యశిస్తున్నారని విద్యాసంస్థల సమస్యలను పరిష్కరిస్తూ వాటి పూరోభివృద్ధికై ఉపాధ్యాయుల పక్షాన వారధిగా నిలుస్తున్నాడని ఆయన అన్నారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మార్గదర్శకన ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జాబ్ కాలండర్ ని తూచా తప్పకుండా అమలుకై అహర్నిశలు పాడుతారని ఆయన అన్నారు. అదేవిధంగా గ్రంథాలయాల పునరుద్ధరణ, విశ్వవిద్యాలయాల అభివృద్ధి, పాత పెన్షన్ విధానం అమలు అలాగే అంతర్జాతీయ క్రీడ ప్రాంగణాలు, ప్రైవేట్ విద్యాసంస్థలు ఉద్యోగులకు బాసట, న్యాయవాదుల రక్షణ చట్టం, మోడల్ స్కూల్ కేజీబీవీ, గురుకుల టీచర్ల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తారని ఆయన అన్నారు. అదేవిధంగా ఉద్యోగుల్లో నైపుణ్యం పెంపొందించడానికి తగు శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఆయన కృషి చేస్తారని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం కాంగ్రెస్ బలపరుస్తున్నటువంటి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోట చంద్రయ్య, వనం రామచందర్ రావు, బండారి సదానందం, కండె పోషం, బర్ల శ్రీనివాస్, తులసిరామ్, చిందం మహేష్, మడ్డి రాజ్ కుమార్, బివి స్వామి గౌడ్, ఎల్లె రామ్మూర్తి, గడ్డం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులకు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆశీర్వాదం..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 23 (అక్షరంన్యూస్)**
ఖమ్మం : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం రూరల్ మండలం టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి కుమార్తె వివాహానికి, కోదాడలో జరిగిన మైసా శంకర్ కుమారుని వివాహానికి హాజరయ్యారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పలు ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ పొంగులేటి ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.



## పాల్వంచ మండలం పరిధిలోని సీతానగర్ (బసవతారకం) కాలనీలో ఘనంగా బొడ్రాయి, ముత్యాలమ్మ, పోతురాజు విగ్రహప్రతిష్ట మహోత్సవం..

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల..**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 23 (అక్షరంన్యూస్)**
పాల్వంచ మండలం పరిధిలోని బసవతారకం కాలనీ పంచాయతీ సీతానగర్ కాలనీలో ఆదివారం బొడ్రాయి, ముత్యాలమ్మ, పోతురాజు విగ్రహప్రతిష్ట మహోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్స వాలు ఈ నెల 21, 22, 23 తేదీల్లో జరిగాయి. చివరోజు ఆదివారం ప్రతిష్టాంగ హెూమము, నిత్య పూజ, రత్నన్యాసం, యంత్ర మరియు విగ్రహప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ట వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొత్వాలవిగ్రహప్రతిష్ట పూజల్లో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. వందలాది మంది మహిళలు, భక్తులు పూజల్లో పాల్గొన్నారు. 2 వేల మందికి అన్నదానం..ఈ సందర్భంగా సుమారు 2 వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమాల్లో విగ్రహప్రతిష్ట ఉత్సవ కమిటీ సభ్యులు నామేపల్లి వెంకటేశ్వరరావు, మాలోత్ కృష్ణ, సిరికొండ రవి, కెలోత్ ప్రేమ్ కుమార్, బిమానపల్లి జయమ్మ, గుగులోత్ శంకర్, చల్లు వెంకన్న, మహేష్, రౌతు రామారావు, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, ఏడిఈ వెంకటేశ్వరరావు, గంధం నర్సింహారావు, శ్రీకాంత్, చిన్న పండు, ఉండేటి శాంతివర్ధన్, బండి ఉదయ్లి, పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు రైలు ఢీ-కొని వ్యక్తి మృతి

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 23:**
ప్రమాదవశాత్తు రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన రఘునా దపల్లి-ఇప్పగూడ రైల్వే స్టేషన్ల మధ్య గల కోమల్ల రైల్వే గేటు వద్ద ఆదివారం చోటు చేసుకుంది. లింగాలఘణపురం మండలం చీటూరు గ్రామానికి చెందిన ఏలిషా(38) మండలంలోని కోమల్ల గ్రామానికి చెందిన కన్నారపు యాదగిరి వద్ద గేదెలు మెపేందుకు పాలేరుగా పని చేస్తున్నాడు. చీటూరులో ఏలిషా కుమారుడి ఆరోగ్యం బాగలేదని తెలియడంతో ఆత్రుతలో ఫోన్ మాట్లాడుకుంటూ రైల్వే గేటు వద్ద రైలు రావడాన్ని గమనించకుండా పట్టాలు దాటుతండగా రైలు ఢీకొనడంతో మృతి చెందాడు. జీఆర్పి హెడ్ కానిస్టేబుల్ రమణా రెడ్డి, కానిస్టేబుల్ నరేష్ సంఘటన స్థలాన్ని సందర్శించి మృత దేహాన్ని జిలా ఆస్పత్రి మార్చురికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన మండల కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి23/ అక్షరంన్యూస్:రుద్రారం గ్రామానికి చెందిన వడ్ల సాయిరాం కుమారుడు శ్రీకాంత్ వివా హ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ వివాహ వేడుకలకు ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా హాజరయ్యారు ఈ సందర్భం గా ఆయననూతనవధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఆయనతోపాటుఈకార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకలకు హాజరైన వడ్డేపల్లి



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి23/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డిపట్టణ కేంద్రంలో వడ్డేపల్లి గ్రామసీనియర్ నాయకుడు మో త్కూరి హనుమాడ్లు కుమారుడు నరేష్ వి వాహ వేడుకలు ఆదివారం ఘనంగా జరి గాయి ఈ వేడుకలకు నియోజకవర్గ సీని యర్ నాయకుడువడ్డేపల్లి సుభాష్ రెడ్డి హా జరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆయన అనుచరులు మహమ్మద్ హాఫీజ్ పటేల్ బిక్కనూర్ మాజీ స ర్పంచ్ శ్రీనివాసరెడ్డి సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జోరందుకున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 23/ అక్షరంన్యూస్: ఎమ్మెల్సీ ఎన్నిక తేదీ సమీపిస్తుండడంతోకాంగ్రెస్ పార్టీ నాయకులు ఎ మ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చే శారు ఇందులో భాగంగా ఉమ్మడి నిజామా బాద్ ఆదిలాబాద్ కరీంనగర్ మెదక్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ సి అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కా ర్యక్రమంలో మాజీ ఎంపిటిసి షేక్ సకావత్ అలి సయ్యద్ గఫార్ తదితరులు పాల్గొ న్నారు

## నేడే ఎల్లారెడ్డికి డీకే అరుణ రాక



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 23/అక్షరంన్యూస్: నేడు ఎల్లారెడ్డి పట్టణానికి బిజెపినాయకురాలుడీకే అరుణ రానున్నా రని బిజెపి నాయకులు తెలిపారు ఈనెల 27న జరుగునున్నఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బిజెపి పార్టీ బలపరిచిన ఎమ్మె ల్సీ అభ్యర్థులు మల్కాకొమురయ్య చిన్న మైల్ అంజిరెడ్డికి మద్దతుగా ప్రచారంలో భాగంగా సోమవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోనిబిజెపి కార్యాలయానికి మధ్యా హ్నం 2:30 గంటలకు బిజెపి నాయకురా లు డికె అరుణ రానున్నారని బిజెపి మండ ల నాయకులు అధిక సంఖ్యలోఎమ్మెల్సీ ఓ టర్లను ఈ కార్యక్రమానికి తరలించికార్యక్ర మాన్ని విజయవంతం చేయాలనిఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఇంచార్జ్ హైమావ తిరెడ్డి జిల్లా అధ్యక్షుడు నీలంచిన్నరాజులు సూచించినట్లుబిజెపినాయకులు తెలిపారు

## రాష్ట్రంలో కొత్త మద్యం బ్రాండ్లు!

- దరఖాస్తుల ఆహ్వానం.. 15వరకు గడువు
- ఆ తర్వాత 10 రోజుల్లో..
- ఆన్‌లైన్‌లో బహిరంగ విచారణ
- బ్రాండ్లపై అభ్యంతరాలుంటే చర్యలు
- కొత్త దేశీయ, విదేశీ మద్యానికి చాన్స్
- ప్రస్తుతం రాష్ట్రంలో 53 కంపెనీల మద్యం

హైదరాబాద్, హైదరాబాద్ ఫిబ్రవరి 23 (() అక్షరంన్యూస్: రాష్ట్రంలో కొత్త దేశీయ, విదేశీ లిక్కర్ బ్రాండ్లు రానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం కొత్త మద్యం బ్రాండ్ల సరఫరాకు అవకాశం కల్పించింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు విక్రయాలు జరపని మద్యం కంపెనీలు, ఇప్పటికే సరఫరా చేస్తున్నా రిజిస్టర్ చేసుకోని బ్రాండ్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తూ తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్(టీజీబీసీఎల్) నోటిఫికేషన్ జారీ చేసింది. మార్చి 15 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఆ నోటిఫికేషన్‌లో పేర్కొంది. అయితే.. కొత్త బ్రాండ్ల విషయంలో నూతన విధానంలో ముందుకు వెళ్తోంది. దాంతో దరఖాస్తుల గడువు ముగిశాక.. 10 రోజుల పాటు ఆన్‌లైన్‌లో బహిరంగ విచారణ జరపనుంది. ఈ క్రమంలో ఏదైనా కంపెనీపై అభ్యంతరాలు వస్తే.. చర్యలు తీసుకోవడంతోపాటు.. ఆ బ్రాండ్‌ను బ్లాక్‌లిస్టులో పెట్టేలా చర్యలు తీసుకోనుంది.అంతేకాకుండా.. రాష్ట్రంలో సరఫరా చేసేందుకు ఆసక్తి చూపే కంపెనీలు.. ఇప్పటికే సరఫరా చేస్తున్న రాష్ట్రాల్లో తమ మద్యం అమ్మకాలు, నాణ్యత ప్రమాణాలకు సంబంధించి ఇబ్బందుల్లేవని, తమ కంపెనీలపై ఎలాంటి ఆరోపణలు లేవని నిర్ధారించేలా.. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల నుంచి సర్టిఫికెట్‌ను జతచేయాల్సి ఉంటుందని నూతన విధానం నిబంధనల్లో స్పష్టం చేసింది. గతంలో 'సోం' బీర్ల కంపెనీ

# భద్రాద్రి పవర్ ప్లాంటు పనులు వేగవంతం చేయండి

### డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్ ఫిబ్రవరి 23అక్షరంన్యూస్:

భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయించాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మల్లు జెన్కో అధికారులను ఆదేశించారు. ఆదివారం ప్రజాభవన్లో భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రం అభివృద్ధి పురోగతి పనులపై జెన్కో అధికారులతో డిప్యూటీ సీఎం సమీక్షించారు. ఈ సమావేశానికి ఎనర్జీ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా హాజరయ్యారు. భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బిహెచ్ఎల్ కంపెనీ వారు అగ్రిమెంట్ ప్రకారం చేయాల్సిన ఎలక్ట్రికల్, సివిల్, మెకానికల్ పెండింగ్ పనులను పూర్తి చేయడానికి నిర్దిష్ట గడువు నిర్దేశించి దానికి అనుగుణంగా పనులు చేయించాలని అధికారులకు సూచించారు.

భద్రాద్రి పవర్ ప్లాంట్ యూనిట్-1 ఉత్పత్తికి సంబంధించి కాలిపోయిన జనరేటర్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తుల గురించి ఆరా తీశారు. మరమత్తు పనులు చేయడానికి టెండర్ పిలిచామని, పనులు పురోగతిలో ఉన్నాయని చీఫ్ ఇంజనీర్ పి.వి శ్రీనివాస్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఇలాంటి సంఘటన మళ్లీ పునరావృతమైనప్పుడు విద్యుత్తు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా ఉండడానికి స్పేర్ గా జనరేటర్ ట్రాన్స్ఫార్మర్ మరొక్కటి కొనుగోలు చేస్తున్నామని, దీనికి కూడా టెండర్ పిలిచినట్లు చెప్పారు.

ఎలక్ట్రికల్, మెకానికల్ కు సంబంధించిన అదనపు పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు.

జెన్కో పరిధిలోని విద్యుత్తు కేంద్రాల్లో సాంకేతిక సమస్యలతో ఏదైనా సంఘటన జరిగి ఉత్పత్తి నిలిచిపోతే వీలైనంత తొందరగా పునరుద్ధరణ చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవడానికి డైరెక్టర్, చీఫ్ ఇంజనీర్ అధికారులతో త్రి సభ్య కమిటీ వేయాలని ఆదేశించారు. విద్యుత్తు ఉత్పత్తిలో తలెత్తిన సాంకేతిక సమస్యను పరిష్కరించడానికి తీసుకోవలసిన అన్ని చర్యల గురించి త్రీ మెన్ కమిటీ నిర్దిష్ట గడువులోగా సమీక్షించి తగిన నివేదికను బోర్డుకు సమర్పించాలని, ఆ తర్వాత బోర్డు నుంచి అనుమతి తీసుకొని విద్యుత్ ఉత్పత్తి పునరుద్ధరణ పనులు వేగవంతంగా పూర్తి చేసి సంస్థకు నష్టం రాకుండా దోహదపడాలన్నారు. సరైన నిర్ణయం సకాలంలో తీసుకునే విషయంలో ఆలస్యం కాకుండాత్రి సభ్య కమిటీ ఉపయోగపడుతుందని వివరించారు.

భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి బి.హెచ్.ఈ.ఎల్ వారు చేయాల్సిన పెండింగ్ పనులు, భద్రాద్రి థర్మల్ విద్యుత్తు ప్లాంటు పనితీరు, వర్షాకాలంలో బొగ్గు నిల్వ చేయడానికి కావలసిన షెడ్డు నిర్మాణ పనులు, సింగరేణి మైనింగ్ నుంచి భద్రాద్రి పవర్ ప్లాంట్ వరకు బొగ్గు రవాణా చేయడానికి ఏర్పాటు చేస్తున్న రైల్వే లైన్ పనులు, సిబ్బంది వసతి గృహ నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.


పవర్ ప్లాంట్ కు సంబంధించి బిహెచ్ఇఎల్ వారు చేయాల్సిన పెండింగ్ మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ పనుల్లో తప్పనిసరిగా వారు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా పర్యవేక్షణ చేయాలన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడొద్దన్నారు. వర్షాకాలం సీజన్లో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు తడి బొగ్గుతో విద్యుత్తును ఉత్పత్తి చేయడం వల్ల సంస్థకు నష్టం వస్తుందని అధికారులు పేర్కొనడంతో బొగ్గు నిల్వ చేయడానికి కావలసిన షెడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

సింగరేణి మైనింగ్ ప్లాంట్ మణుగూరు నుంచి భద్రాద్రి, థర్మల్ పవర్ స్టేషన్ ప్లాంట్ వరకు కొనసాగుతున్న రైల్వే లైన్ నిర్మాణ పనుల పురోగతి గురించి ఆరా తీశారు. 18.67 కిలోమీటర్ల పొడవునా రైల్వే లైన్ నిర్మాణ పనులకు 201.30 ఎకరాలు భూసేకరణ జరుగుతుందన్నారు. రైల్వే లైన్ పనుల్లో వేగం పెంచడానికి ప్రతి వారం సమీక్ష జరపడంతో పాటు క్యాలెండర్ ఫిక్స్ చేసి పనులు చేయించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు మరియు సిబ్బంది వసతి గృహ నిర్మాణ పనుల వేగం పెంచాడానికి క్యాలెండర్ ఫిక్స్ చేసి టార్గెట్ విధించాలని సూచించారు.

భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రంలో ఏ చిన్న సంఘటన జరిగిన పవర్ ప్లాంటు ఛీఫ్ ఇంజనీర్ పూర్తి బాధ్యత వహించాలని, వెంటనే ఆ విషయాన్ని తనతో పాటు సీఎండి దృష్టికి తీసుకురావాలన్నరు. ఈ విషయంలో ఆలసత్వం వహిస్తే చర్యలుంటాయన్నారు. పవర్ ప్లాంటులో పని చేయడానికి కావాల్సిన నాన్ టెక్నికల్ కార్మికులను ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ద్వారా స్థానిక గిరిజనులను నియామకం చేసుకోవాలని సూచించారు. విద్యుత్తు ఉత్పత్తికి వాడుతున్న బొగ్గు ద్వారా వస్తున్న బూడిదను వినియోగంలోకి తీసుకురావాడానికి ఆలోచన చేస్తున్నట్టు వివరించారు.

స్థానికి ట్రైబల్ యువతను స్వయం ఉపాధి రంగంలో ప్రోత్సహించడానికి బూడిదతో ఇటుకలు తయారు చేయించే యూనిట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన నేపత్యంలో బూడిదతో ఇటుకలు తయారు చేసుకునే యువతకు మంచి లాభం చేకూరుతుందన్నారు. భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రానికి సంబంధించి త్రి-డి వాక్ వే మోడల్ తయారు చేయించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో జెన్కో డైరెక్టర్లు అజయ్, సచ్చిదానంధం, లక్ష్మయ్య, ఛీఫ్ ఇంజనీర్లు శ్రీనివాస్ రావు, రత్నాకర్ రావు, పి.వి శ్రీనివాస్, జేవాకూమార్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయంలో పగుళ్లు!

- భవనంలో చాలా చోట్ల ఉన్నాయ్
- బయటకు అందంగా కనిపించేందుకు నట్లు, బోల్టులతో రెయిలింగ్‌ల ఏర్పాటు
- వాటి ద్వారా వర్షపు నీరు చేరి తుప్పు పట్టి ఊడిపడిన జీఎఫ్ఆర్‌సీ ఫ్రేమ్
- భవనం లోపల పిల్లర్ల ఫ్రేమ్‌లకు పగుళ్లు.. ప్రభుత్వానికి విచారణ కమిటీ నివేదిక

హైదరాబాద్, ఫిబ్రవరి 23 అక్షరంన్యూస్:

రాష్ట్ర సచివాలయ నూతన భవనంలో చాలా చోట్ల పగుళ్లు వచ్చినట్లు తెలుస్తోంది. డిజైన్ కోసం నిర్మించిన పిల్లర్లకు అమర్చిన ఫ్రేమ్‌లతోపాటు కొన్ని గోడల్లోనూ ఈ పగుళ్లు వచ్చినట్లు సమాచారం. ఇటీవల సచివాలయం రెయిలింగ్ పెచ్చులు ఊడిపడిన ఘటనపై విచారణ జరిపిన కమిటీ.. ఈ విషయాన్ని ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిసింది. "సచివాలయంలో చాలా చోట్ల పగుళ్లు ఉన్నాయి. కొన్ని పిల్లర్లకు అమర్చిన మోడల్ ఫ్రేమ్‌లకూ పగుళ్లు వచ్చాయి. బయటికి అందంగా కనిపించేందుకు అంతస్తుల వారీగా ఏర్పాటు చేసిన రెయిలింగ్‌లకు లోపలి వైపు నట్లు, బోల్టులను అమర్చారు. ఐదో అంతస్తు నుంచి ఊడిపడిన జీఎఫ్ఆర్‌సీ ఫ్రేమ్ లోపలివైపు కూడా నట్లు, బోల్టులతో అమర్చారు. అవి వర్షానికి తడిసి, ఆ నీరు లోపలికి చేరడంతో నట్లు, బోల్టులు తుప్పు పట్టాయి. దీంతో బరువును మోయలేక అవి ఊడిపడ్డాయి. ఆ కారణంగానే గ్లాస్ ఫైబర్ రీయిన్‌ఫోర్స్‌డ్ కాంక్రీట్ (జీఎఫ్ఆర్‌సీ)తో ఉన్న ఫ్రేమ్ ఊడి పడింది" అని ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో కమిటీ పేర్కొంది. ఈ నెల 13న సాయంత్రం సచివాలయం దక్షిణభాగం వైపు పోర్టికో పక్కన ఐదో అంతస్తుపై మోడల్ కోసం జీఆర్ఎఫ్‌సీతో అమర్చిన రెయిలింగ్ పెచ్చులు ఊడిపడిన విషయం తెలిసిందే. ఆ పెచ్చులు అక్కడే నిలిపి ఉంచిన రామగుండం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం తిరుపతి కారుపై పడడంతో.. కారు కొంతమేర దెబ్బతింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. కాగా, ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఘటన ఎలా జరిగింది, పెచ్చులు ఎలా ఊడిపడ్డాయనే అంశాలపై సంబంధిత శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరా తీశారు. మరోవైపు ఆర్‌అండ్‌బీ, ఐటీ శాఖతోపాటు సచివాలయాన్ని నిర్మించిన సంస్థ ప్రతినిధులతో కలిపి ఉన్నతాధికారులు విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ తాజాగా సమగ్ర వివరాలతో కూడిన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. సచివాలయం లోపల డిజైన్ కోసం నిర్మించిన పిల్లర్లకు అమర్చిన ఫ్రేమ్‌లలోనూ చాలా పగుళ్లు ఉన్నాయని విచారణ కమిటీ పేర్కొన్నట్లు తెలిసింది. వాస్తవానికి ఆ ఫ్రేమ్‌లలో పగుళ్లు బహిరంగంగానే కనిపిస్తున్నాయి. బాల్కనీల్లో రూఫ్‌టాపకు అమర్చిన కొన్ని డిజైన్లు కూడా వంకర్లు తిరిగి, ఊడిపోయే స్థితిలో ఉన్నాయి. కొన్ని గోడల్లోనూ పలుచోట్ల పగుళ్లు కనిపిస్తుండడం గమనార్హం. కాగా, సచివాలయం లోపలి వైపు పగుళ్లన్నింటికీ మరమ్మతులు చేపట్టాలని కమిటీ సూచించింది. అయితే ఆయా మరమ్మతులకు అయ్యే వ్యయాన్ని సదరు నిర్మాణ సంస్థే భరించాల్సి ఉంది. నిర్మాణ సమయంలో ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందంలోనూ ఈ నిబంధన ఉందని అధికారిక వర్గాల ద్వారా తెలిసింది. ఈ నేపథ్యంలోనే విచారణ కమిటీ తేల్చిన పగుళ్లు, వాటి మరమ్మతులకు సంబంధించి అన్ని పనులనూ త్వరితగతిన పూర్తిచేయాలని ఉన్నతాధికారులు ఆదేశించినట్లు సమాచారం. కాగా, గత ప్రభుత్వ హయాంలో 2019లో నూతన సచివాలయం కోసం శంకుస్థాపన చేయగా.. 2023 ఏప్రిల్ 30న భవనాన్ని ప్రారంభించారు. ప్రారంభమై రెండేళ్లు కూడా కాకముందే ఫ్రేమ్‌లు ఊడిపడడం, పగుళ్లు రావడంతో నిర్మాణ నాణ్యతపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. సచివాలయ భవనం నిర్మాణం కోసం సుమారు రూ.1500కోట్లు ఖర్చు చేశారు.

# చౌటుప్పల్ లో చికెన్ మేళ

## భారీగా హాజరైన ప్రజలు




**హైదరాబాద్,** ఫిబ్రవరి 23 అక్షరంన్యూస్: చౌటుప్పల్ పట్టణ కేంద్రం వలిగొండ రోడ్డు వద్ద చికెన్, ఎగ్ మేళ నిర్వహించారు. వెంకాబ్, స్థానిక పౌల్ట్రీ ట్రేడర్స్ ఆధ్వర్యంలో చికెన్ మేళ నిర్వహించగా భారీగా ప్రజలు హాజరయ్యారు. దాదాపు 500 కిలోల ఉడికించిన చికెను ఉడకబెట్టిన 3000 గుడ్లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, బాడుప్ల కేవలం పక్షులకు మాత్రమే వస్తుందని, మనుషులకు రాదని తెలిపారు. 70 డిగ్రీల సెంటిగ్రేట్ దాటిన చికెన్ తింటే ఎలాంటి వ్యాధులు సోకవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకాబ్ సంస్థ తెలంగాణ ఇన్చార్జి సెంథిల్ కుమార్, స్థానిక పౌల్ట్రీ ట్రేడర్స్ యజమానులు గంగిడి ఆనంద్ రెడ్డి, ముత్యాల పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ కి ఘనంగా సన్మానం



**హైదరాబాద్,** ఫిబ్రవరి 23 అక్షరంన్యూస్: చౌటుప్పల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ ని భవానీ యూత్ సభ్యులు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం యూత్ సభ్యులు మాట్లాడుతూ, ఎన్నో రోజుల నుంచి పెండింగ్ ఉన్న పనులను వైస్ చైర్మన్ గౌడ్ దగ్గరుండి పనులు చేయించారని అన్నారు. రానున్న రోజుల్లో మళ్లీ ఆయనను గెలిపించి మున్సిపల్ చైర్మన్ ని చేస్తామని అన్నారు. అనంతరం మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, నేను చౌటుప్పల్ ప్రజలకి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నమోని గోవిందు, అన్నమోని పాండు, రాములు, సురేష్, శివాజీ, రాకేష్, సంతోష్, శివ, మురళి, గడ్డం రఘుపతి, గఫర్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలానంద ట్రస్ట్ 85వ వార్షికోత్సవం






**హైదరాబాద్,** ఫిబ్రవరి 23 అక్షరంన్యూస్:
బాలానంద ట్రస్ట్ 85వ వార్షికోత్సవం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్టూనిస్ట్ సరసి, ఎడిటర్ కళ పత్రిక సి.ఈ. ఓ డాక్టర్ మొహమ్మద్ రఫీ, ఏ.పి.ఎస్. ఓ వ్యవస్థాపక అధ్యక్షురాలు కే.ఎస్.ఆర్.మూర్తి ,బల నటి లక్ష్మి ప్రసాద్ ,హాజరయ్యారు ...ఈ వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థులు, విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులతో నృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు..తమ అట,పాటలతో ప్రేక్షకులను అలరించారు ...నృత్య ప్రదర్శనలో పాల్గొన్న వారికి బహుమతుల ప్రధానం చేశారు..

# మన దేశ వ్యవహారాల్లో వేలు పెడుతున్నదెవరు ?

**హైదరాబాద్,** ఫిబ్రవరి 23అక్షరంన్యూస్:

స్వాతంత్ర్యానంతరం మనం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాం. ఇటీవల మళ్లీ అలాంటి కుయుక్తులు సాగుతున్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. మనదేశ

అంతర్గత వ్యవహారాల్లో బైడెన్ ప్రభుత్వం జోక్యం చేసుకున్నట్లు వెల్లడయ్యింది. అదికూడా ఎన్నికల వ్యవహారంలో తలదూర్చి నిధులు కేటాయించినట్లుగా తెలుస్తోంది. ఇక్కడ ఓ విషయం గమనిస్తే..కాంగ్రెస్ నేత రాహుల్ గతంలో అమెరికాలో పర్యటించారు. ఆయన అక్కడే ఉండి మనదేశ అంతర్గత వ్యవహారాలపై అనేకం మాట్లాడారు. ఆ తరవాతే ఆదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ నివేదిక వచ్చింది. ఇప్పుడు ట్రంప్ మరో బాంబు పేల్చారు. ఈ రెంటికీ ఏమైనా సంబంధం ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. వీటిని జాగ్రత్తగా గమనిస్తే అనుమానాలు ఉన్నట్లు రాజకీయ నిపుణులు కూడా భావిస్తున్నారు. అయితే అంతర్గ వ్యవహారాల్లో దూరి దేశాన్ని అస్థిరపరచాలన్న చీప్ ట్రిక్స్ ఆడారా అన్నది ముమ్ముందు తేలనుంది. భారత్, అమెరికాలు ప్రపంచంలో రెండు అతి పెద్ద ప్రజాస్వామిక దేశాలు మాత్రమే కాదు, అగ్రగామి ఆర్థిక వ్యవస్థలు కూడా. ఆర్థిక సత్తాలో ప్రథమ స్థానంలో ఉన్న అమెరికా, ఐదవ స్థానంలో ఉన్న భారత్ మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడడం ప్రపంచానికీ అత్యంత ప్రయోజనకరంగా మారనుంది. అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్‌ను అమెరికా వదులుకోవడానికి సిద్ధంగా లేదు. అలాగే అనేకమంది మన మేధావులు ఇప్పుడు అమెరికన్ ఐటిని శాసిస్తున్నారు. గతంలో మోదీ పర్యటనతో భారతీయ అమెరికన్లలో ఒక రకమైన ఆత్మ స్థైర్యం, బలం ఏర్పడిందనడంలో సందేహం లేదు. అమెరికా జనాభాలో ఒక శాతంగా ఉన్న భారత అమెరికన్లు ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కావాలని కోరుకుంటున్నారు. ఈ క్రమంలో కొందరు అస్థిరపరచే చర్యలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇలాటి వారిపై కఠినంగా ఉండాల్సిందే. నిజానికి మనం ఏ దేశంలోనూ వేలుపెట్టే అవకాశం తెచ్చుకోం. ఇతరులు జోలికి వస్తే ఊరుకోం. ఏ దేశానికైనా పటిష్టమైన విదేశాంగ విధానం ఉండాలి. ప్రపంచ దేశాల్లో ఇదే ముఖ్యం. ఇతర దేశాలు కష్టసమయాల్లో ఉంటే ఆదుకోవాలి. అన్నార్తులను ఆదుకునే ప్రయత్నం చేయాలి. ఇరుగుపొరుగుతో ఇచ్చిపుచ్చుకునే ధోరణి ముందునుంచీ మనం పాటిస్తున్నాం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటూనే..సర్వస్వతంత్రంగా మనగలగేలా మన గత పాలకులు, ప్రస్తుత పాలకులు వ్యవహరిస్తున్నారు. గతంలో పాక్ మంత్రులు పలువురు ఇలాగే ప్రేలారు. తల్లిపాలు తాగి రొమ్ముగుద్దే రకంలో పాక్ ముందుంటుంది. ఇప్పుడు బంగ్లా తోడయ్యింది. బిబిసి కూడా అడపాదడపా తన కుట్రలను వెల్లడిస్తోంది. మొన్నటికి మొన్న మాజీ చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ ఇంటర్వ్యూలో కూడా బిబిసి అడిగిన ప్రశ్నలు దాని కుత్సిత స్వభావాన్ని బయటపెట్టాయి. ఆదానీ విషయంలో కూడా అమెరికా హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలను గర్హించాల్సిందే. దేశంలో మనం నిలదీయాల్సిన సమస్యల్లో విదేశీయులను తలదూర్చేలా చేయడం వల్ల అంతర్జాతీయంగా మనపరువును మనమే పోగొట్టుకున్న వారం అవుతాం. నిజానికిమోదీ హయాంలో ప్రపంచ దేశాల్లో భారత్‌కు లభించినంత గుర్తింపు మరే ప్రధానమంత్రి హయాంలో లభించలేదన్న విషయం ఎవరైనా గుర్తించాల్సిందే. కరోనా సమయంలో అనేక పేద దేశాలకు ఉచితంగా వ్యాక్సిన సరఫరా చేసి వారికి అండగా నిలిచారు. అలాగే టర్కీ, సిరియా భూకంప బాధితులకుఅండగా నిలిచిన మన బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. గత పదేళ్లలో మోదీ ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలలోనూ పర్యటించి భారత్‌కు అంతర్జాతీయంగా అనితరసాధ్యమైన గుర్తింపు తీసుకుని వచ్చారు. ఏదేశమేగినా మోడీ గురంచి చర్చించుకునేలా చేశారు. విదేశాగ విధానంలో మోడీ కొత్త ఒరవడిని

సృష్టించారు. అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాలతోపాటు చైనాతో కూడా సత్సంబధాలు నెలకొల్పడంలో మోడీ విజయం సాధించారు. చిన్నిచిన దేశాలకు ఆపన్నహస్తం అందించడం ద్వారా భారత్ వారికి అండగా నిలుస్తుందన్న భరోసా ఇచ్చారు. భారతదేశంలో విచ్ఛిన్నకర శక్తులను ఏరివేయడం, కశ్మీర్‌లో పాక్ ఉగ్రవాదానికి కళ్లెం వేయడం వెనుక ప్రపంచ దేశాల అండదండలున్నాయని,మోదీ వివిధ దేశాధినేతలతో ఏర్పర్చుకున్న సత్సంబంధాల వల్లే ఇవాళ మనకు అంతర్జాతీయ మద్దతు లభిస్తున్నదని విదేశీ వ్యవహారాలను పరిశీలించే వారెవరికైనా అర్థమవుతుంది. పాక్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించడం, ఇస్లామిక్ దేశాలు కూడా ఆ దేశానికి మద్దతు నీయకపోవడం, అంతర్జాతీయంగా పాకిస్థాన్ ఏకాకి కావడం మొదలైన పరిణా మాలు భారత్‌కు అంతర్జాతీయంగా ఉన్న పట్టును సూచిస్తున్నాయి. ముఖ్యంగా అమెరికా అండదండలు బలంగా లభించాయని స్పష్టమవుతోంది. ప్రపంచంలో మోడీ సమర్థ నేతగా ఎదగడం వల్లనే అనేక దేశాలు ఇప్పుడు భారత్‌వైపు చూస్తున్నాయి. ఈ రకమైన మద్దతు ద్వారా మనదేశ ప్రతిభ విస్తరించడమే గాకుండా ప్రపంచంలో మనకు పెద్దన్న పాత్రను కట్టబెడుతున్నాయి. ప్రధానంగా ఇస్లామిక్ టెర్రరిజంపై పోరాడుతున్న దేశంగా భారత్‌తో కలసి అనేక దేశాలు ముందుకు వస్తున్నాయి. అందులో అమెరికా కూడా ఉంది. అందుకే అమెరికాలో మోదీ పర్యటించినప్పుడల్లా ప్రపంచం ఆసక్తిగా చూస్తోంది. ఇరు దేశాల్లో గతంలో ఎన్నడూ లేనంత చెలిమి నెలకొంది. ముఖ్యంగా మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారత్ – అమెరికాల మధ్య సాన్నిహిత్యం మరింత పెరిగింది. భారత్, అమెరికా ప్రభుత్వాధినేతల మధ్య ఎన్నడూ లేని రీతిలో దృఢంగా వున్నాయి. ఉగ్రవాదం,ఆర్థిక అసమానతలు, రక్షణ సహకారం,ఇంటెలిజెన్స్ సమాచార పంపిణీ, పర్యావరణం, సైబర్ నేరాలు, ఇంధన భద్రత, కమ్యూనికేషన్ విప్లవం, వర్తక సంబంధాలు, పెట్టుబడులు, మార్కెట్ విస్తరణ, ఉపాధి కల్పన వంటి అనేక విషయాలపై అమెరికా భారత్‌లు ఒక స్పష్టమైన అవగాహనతో ఉన్నాయి. ఉగ్రవాదాన్ని కలిసికట్టుగా నిర్మూలించడం ఎంత ముఖ్యమో, ప్రపంచ మార్కెట్‌లో చైనా దూకుడు తగ్గించడం కూడా అంతే ముఖ్యమని ఇరు దేశాలు భావిస్తున్నాయి. అమెరికా,చైనా దేశాల మధ్య పెరుగుతున్న స్పర్థలు, వాణిజ్య పోటీ భారత్‌కు ఎంతో ఉపకరిస్తుందనడంలో సందేహం లేదు. అంతేకాక అమెరికా టెక్నాలజీ సంస్థలకు భారత్‌లో లభిస్తున్న అతి పెద్ద వినియోగ మార్కెట్, బహిరంగ డేటా వరప్రదాయినిగా కనిపిస్తోంది. టెక్నాలజీ రంగంలో వస్తున్న మార్పులను వినియోగించుకోకపోతే ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదని అందరికీ తెలుసు. ఈ క్రమంలో ఎలాంటి సవాళ్లనయినా తిప్పికొట్టగలగాలి.

# గ్రామాల్లో కోతుల బెడద..నగరాల్లో కుక్కల బాధ





### పిల్లలు,మహిళలు, వృద్ధులు స్వేచ్ఛగా వెళ్లలేని పరిస్థితి

### చర్యలు తీసుకోవడంలో అధికారుల విఫలం

హైదరాబాద్,ఫిబ్రవరి23అక్షరంన్యూస్:

గ్రామాల్లో కోతుల బెడద తీవ్ంగా ఉంది. పంటలను నాశనం చేస్తున్నాయి. ప్రజలమీద పడి రక్కుతున్నాయి. గ్రామాల్లో ప్రజలు తమ ఇంటిని ఓ జైలులాగా గ్రిల్స్‌తో నిర్మించుకుంటున్నారు. స్థానిక ఎన్నికల మడావిడిలో ఇప్పుడు చాలామండి కోతుల సమస్యను తెరపైకి తెస్తున్నారు. కోతుల నిర్మూలనకు ఏం చేస్తారో చెప్పాలని అడుగుతున్నారు. అయితే అటవీ అధికారులు మాత్రం ఇన్నేళ్లయినా కోతులను తరలించే చర్యలు చేపట్టలేదు. గతంలో కెసిఆర్ సిఎంగా ఉన్న సమయంలో కోతులు వాపస్ పోవాలని నినాదం ఇచ్చారు. ఆయన పోయారు తప్ప, కోతులు మాత్రం అక్కడే ఉన్నాయి. పాలకుల్లో చిత్తశుద్ధి లేదనడానికి ఇదే నిదర్శనం. అలాగే రేవంత్ సర్కార్ కూడా పెద్దగా

పట్టించుకోవడం లేదు. అటవీశాఖ మంత్రి కొండా సురేఖ ఏనాడూ ఈ సమస్యపై కనీస విచారణ కూడా చేయలేదు. ఏదైనా ఘటన జరిగినప్పుడు హడావిడి చేయడం..తరవాత మిన్న కుండడం ప్రభుత్వాలకు పరిపాటిగా మారింది. అగ్రిప్రమాదాలు, బస్సుల ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, కాలువల్లో కొట్టుకు పోవడం, వీధికుక్కల బారిన పడడం వంటి అనకానేక ప్రమాదాల సందర్భంగా జరుగుతున్న తీరు ఇందుకు నిదర్శనంగా చూడాలి.
ప్రమాదాలు జరగ్గానే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పడం, మళ్లీ మరచి పోవడం..జరుగుతోంది. యథారాజా తథా ప్రజ అన్న చందంగా అధికారుల తీరు ఉంటోంది. అధికారులు అప్పటికప్పుడు హడావిడి చేయడం తప్ప మరోటి కానరావడం లేదు. ఎపిలో గ్యాస్ లీక్ ప్రమాదాలు కూడా ఈ కోవలోకే వస్తాయి. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలో కుక్కల గుంపులు అనేకమందిని బలి తీసుకున్నాయి. ఉదయం ఒంటరిగా వెళ్లలేని పరస్థితి ఉంది. నగరంలో దాదాపు 4 లక్షల 61 వేల కుక్కలు ఉన్నాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అయితే వీటికి తోడు పెంచుకుంటున్న కుక్కలు కూడా మరో ఐదు లక్షలు ఒక్క గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఉంటాయని తెలుస్తోంది. ఇందులో జర్మన్ షెఫర్డ్, డాబర్మెన్ లాంటిలాంటి భయంకరమైన కుక్కులు కూడా ఉన్నాయి. ఈ కుక్కలన్నీ వీధుల్లో తిరుగుతూ.. సామాన్య ప్రజలకు భయ భ్రాంతులను కలిగిస్తున్నాయి. అలాగే కుక్కల దాడితో ప్రమాదాలు జరుగతున్న ఘటనలు కూడా ఉన్నాయి. అధికారులు చేస్తున్న ఖర్చు వల్ల ప్రభుత్వ ఖాజానా గుల్ల అవుతోందే తప్ప లక్ష్యం నెరవేరడం లేదని హైదరాబాద్ డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మన్ కె. కాశీనాథ్ గతంలో అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చారు. కుక్కలు పరుగెత్తుకుని వస్తున్న సందర్భాల్లో టూవీలర్‌పై పోతూ కిందపడి దెబ్బలు తాకిన వారు, ప్రమాదాలకు గురయిన వారు అనేకులు ఉన్నారు. అలాగే నడకదారిలో ఇవి అడ్డగించి కరుస్తున్న కేసులు అనేకం ఉన్నాయన్నారు. పిల్లలు వీధుల్లో లేదా పార్కుల్లో స్వేచ్ఛగా ఆడుకునే పరిస్థితి నగరంలో లేదు. మహిళలు, వృద్ధులు ధైర్యంగా రోడ్డుపై అడుగు పెట్టకుండా కుక్కలు అడ్డుకుంటు న్నాయి. ఇకపోతే వీధికుక్కలకు తోడు పెంచుకుంటున్న కుక్కలు కూడా రోడ్లపైనే మలమూత్రాలు పోయడం వల్ల వీధులు ఖరాబు అవుతున్నాయని, వాటిని క్లీన్ చేయడం పారిశుధ్య సిబ్బందికి కూడా సమస్యగా ఉంది. కుక్కల పెంపకందారులు నిబంధనలు పాటించకుండా రోడ్లపైనే వాటిని మలమూత్రాలకు వదిలేస్తున్నారు. పెట్ డాగ్స్‌కు లైసెన్స్ తప్పనిసరి చేసి,నిబంధనల మేరకు పెంచుతున్నారా లేదా అన్నది కూడా చూడాల్సి ఉంది. కుక్కల కోసం నగర శివార్లలో సషెల్టర్లు ఏర్పాటు చేసి, స్టెరిలైజ్ చేయడం వల్ల మంచి ఫలితాలతో పాటు డాగ్ లవర్స్‌కు కూడా వాటిని రక్షించుకునే అవకాశం ఉంటుంది. నగరంలో ఉన్న వీధికుక్కల్లో 75 శాతం కుక్కలు అంటే 3 లక్షల20 వేల కుక్కలకు స్టేరిలైజేషన్ పూర్తి చేశామని బల్దియా వెటర్నరీ ఆఫీసర్లు చెబుతున్నారు. నగరంలో వీధి కుక్కలు, కోతుల సమస్యను పరిష్కరిం చేందుకు తోణ చర్యలు తీసుకోవాల్సి ఉంది. గతంలో కుక్క కరిచి ఓ బాలుడు చనిపోతే.. ఆ కుటుంబానికి నష్ట పరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం కేవలం సారీ చెప్పి చేతులు దులుపుకుందని పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి ఆనాడు ఆరోపించారు. కనీస సానుభూతి చూపని రాక్షస ప్రభుత్వం ఇది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ఇప్పుడు కనీస చర్యలకు ఆయన కూడా ఉపక్రమించడం లేదు.

# మారని ఎయిర్ ఇండియా తీరు

విరిగిన సీట్లో గంటన్నర ప్రయాణించా

కేంద్రమంత్రి చౌహాన్ అసహనం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి23 అక్షరంన్యూస్:ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా తీరుపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మండిపడ్డారు. టాటాల చేతికి వచ్చినా పనితీరులో మార్పు రాలేదని అన్నారు. ఇంత అద్వానంగా ఉంటుందని ఊహించలేక పోతున్నానని అన్నారు. ఇటీవల భోపాల్ నుంచి ఢిల్లీకి ప్రయాణించిన సందర్భం లో తనకు విరిగిపోయిన సీటు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ప్రయాణికులను మోసం చేయడమే అవుతుందని వ్యాఖ్యానించారు. ఎయిర్ ఇండియా నిర్వహణను టాటా గ్రూప్ తీసుకున్న తర్వాత ఎయిర్‌లైన్స్ సేవలు మెరుగుపడతాయని అనుకున్నానని.. కానీ అది తన అపోహేనని అర్థమయ్యిందని మంత్రి అసహనం వ్యక్తంచేశారు. విమానం ఎక్కిన వెంటనే నేను బుక్ చేసుకున్న సీటు విరిగి ఉండడంతో ఆశ్చర్యపోయాను. దీనిపై ఎయిర్‌లైన్స్ సిబ్బందిని ప్రశ్నించగా.. ఈ సమస్యను యాజమాన్యం ఆలస్యంగా గుర్తించిందని..ఈ సీటు టికెట్‌ను ప్రయాణికులకు విక్రయించకూడదని ఆదేశించిందని తెలిపారు. విమానంలో అదొక్కటే కాకుండా మరిన్ని సీట్లు కూడా సరిగా లేవని సిబ్బంది చెప్పారని కేంద్రమంత్రి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. తోటి ప్రయాణికులు తమ సీట్లలో కూర్చోమని ఆఫర్ చేశారని అన్నారు. కానీ వారికి ఇబ్బంది కలిగించడం ఇష్టంలేక తాను అదే విరిగిపోయిన సీట్‌లోనే గంటన్నర పాటు కూర్చొని ప్రయాణించానని తెలిపారు. ప్రయాణికుల నుంచి పూర్తి ఛార్జీలు వసూలు చేసి, అసౌకర్యమైన సీట్లు కేటాయించడం ప్రయాణికులను మోసం చేసినట్లు కాదా అని మండిపడ్డారు. భవిష్యత్తులో అయినా ఎయిర్ ఇండియా యాజమాన్యం తమ ప్రయాణికులను ఇటువంటి అసౌకర్యానికి గురికాకుండా చర్యలు తీసుకుంటుందా లేదంటే వారి అవసరాన్ని సొమ్ము చేసుకోవడానికి వాడుకుంటుందా అని ప్రశ్నించారు. కేంద్రమంత్రి ట్వీట్‌పై ఎయిర్‌లైన్స్ స్పందిస్తూ.. ఆయనకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు చెప్పింది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. 1932లో టాటా గ్రూప్ టాటా ఎయిర్ సర్వీసెస్ పేరుతో ఎయిర్ ఇండియాను స్థాపించగా.. స్వాతంత్యం÷-ర వచ్చాక 1953లో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఈ సంస్థను జాతీయం చేశారు.




# ప్రతి శనివారం ఇక సినీ వారం




సర్వ కళల సమాహారం సినిమా.. తెరపై తమ పేరు చూసుకోవాలనుకునే కళాకారుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చుకోవాలంటే ఎక్కడో సాయం అందాలి.. సినీ రంగం వైపు అడుగులు వేస్తున్న...సర్వ కళల సమాహారం సినిమా.. తెరపై తమ పేరు చూసుకోవాలనుకునే కళాకారుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చుకోవాలంటే ఎక్కడో సాయం అందాలి.. సినీ రంగం వైపు అడుగులు వేస్తున్న ఔత్సాహికుల కళాత్మకతను, సృజనాత్మకతను గుర్తించే వారుండాలి. ఈ ప్రయత్నంలో ఉన్న వారికి తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మంచి అవకాశం కల్పిస్తోంది. రవీంద్రభారతిలోని థియేటర్‌కు పైడి జయరాజ్ ప్రివ్యూ థియేటర్ గా నామకరణం చేసి యువతరం తీసిన షార్ట్ ఫిల్మ్స్, డాక్యుమెంటరీలను ఈ వేదికపై ప్రదర్శింపజేస్తున్నారు.

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సంచాలకుడు మామిడి హరికృష్ణ నేతృత్వంలో 2016లో సినివారం పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. 'ప్రతి శనివారం సినివారం' పేరిట ప్రారంభమైన ఈ వేదికపై వందలాది లఘు చిత్రాలను ప్రదర్శించారు. తెలుగు సినిమా రంగానికి చెందిన దిగ్గజ దర్శకులను ఆహ్వానించి ఈ వేదికపై చర్చా గోష్ఠి నిర్వహించారు. ప్రముఖ దర్శకులు శేఖర్ కమ్ముల, వంశీ పైడిపల్లి, హరీష్ శంకర్, ఎన్.శంకర్, నర్సింగరావు, తరుణ్ భాస్కర్, వేణు ఊడుగుల, ప్రవీణ్ సత్తారు, శ్రీనాథ్, సందీప్ రెడ్డి వంగా, సంకల్ప్ రెడ్డి, వీ.ఎన్.ఆదిత్య, బాహుబలి రచయిత విజయేంద్రప్రసాద్ వంటి ప్రముఖలతో ఔత్సాహిక కళాకారులతో ఇంటరాక్షన్ నిర్వహించారు. ఈ ప్రయాణంలో భాగంగా సినివారం ఇప్పుడు 3వ వెర్షన్‌ను పునః ప్రారంభించింది.

### సినివారం టు సినిమా దర్శకులుగా..

సినివారం వేదికగా తమ షార్ట్ ఫిల్మ్‌లను ప్రదర్శించిన వారు పెద్ద సినిమాలతో దర్శకులుగా తెలుగు చిత్రసీమకు పరిచయం అయ్యారు. ఇప్పటివరకూ 15మంది దర్శకులు సినీ ఇండస్ట్రీకి పరిచయం కావడం విశేషం. వీరి ఫోటోలు పైడి జయరాజ్ ప్రివ్యూ థియేటర్ హాల్‌లో ఏర్పాటు చేశారు. తరుణ్‌భాస్కర్ (పెళ్ళిచూపులు), కేవీఆర్ మహేంద్ర(దొరసాని), సాహిత్ మోత్కూర్ (సవారి), ఉదయ్ గుర్రాల (మొయిల్), బడుగు విజయ్‌కుమార్ (తమసోమ జ్యోతిర్గమయా), వేణు ముల్కల (విశ్వక్), సంపత్ కుమార్ (సూరాపానం), గంగాధర్ అద్వైత (సురభి 70ఎంఎం), సూర్యతేజ(ఫోకస్), ధ్రువ (కిరోసిన్), జాన్ జక్కి (2020గోల్‌మాల్), అక్షరకుమార్ (షరతులు వర్తిస్తాయి), నవీన్ కుమార్ గట్టు (శరపంజరం) వంటి వారు తెలుగు సినిమా రంగానికి దర్శకులుగా పరిచయమయ్యారు.

### సినివారం కోసం సంప్రదించండిలా..

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రతి శనివారం సినివారం పేరిట రవీంద్రభారతిలోని పైడి జయరాజ్ ప్రివ్యూ థియేటర్‌లో లఘు చిత్రాలను ప్రదర్శిస్తారు. దీని కోసం రవీంద్రభారతి ప్రాంగణంలోని భాషా సాంస్కృతిక కార్యాలయంలో సంప్రదించవచ్చు. తమ సినిమా వివరాలతో అక్కడ నమోదు చేసుకోవాలి. లఘు చిత్రాల సంఖ్యను బట్టి ప్రతి శనివారం ఒకటి లేదా రెండు సినిమాలు ప్రదర్శిస్తారు. అక్కడికి రెగ్యులర్‌గా వచ్చే ప్రేక్షకులతో పాటు సినిమాకు సంబంధించిన ప్రేక్షకులు అధిక సంఖ్యలో వస్తుంటారు. కార్యాలయంలో నమోదు చేయడం కుదరని వారు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా నమోదు చేసుకోవచ్చు.

### సినిమా కలను సినివారంతో సాకారం చేసుకోండి

సినిమాలు, కళల ద్వారా మన సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవించే ప్రతిభావంతుల కోసం సినివారం తలుపులు తెరిచి ఉంటాయి. మీ చలన చిత్రాలకు వేదికనందించి మీ సృజనాత్మకతను ప్రపంచానికి పరిచయం చేస్తాం. ప్రస్తుతం తెలంగాణ నేపథ్యమున్న కథలు, సినిమాలు...కళాకారులు, టెక్నిషియన్‌లు విజయాలు సొంతం చేసుకుంటున్నారు. తెలంగాణ ప్రతిభ లక్ష్యంగా 2016లో సినివారం ప్రారంభించాం ఈ ఎనిమిదేళ్లలో వందల లఘు చిత్రాలను తెరపై ప్రదర్శించడంతో పాటు సినీ రంగ నిపుణులతో నేరుగా పరిచయం చేసే కార్యక్రమాలు చేపట్టాం.

## వంగే రకం కాదు మింగే రకాన్ని అంటున్న ఆనంది



నటి ఆనంది కి తెలుగులో కంటే తమిళంలో ఎక్కువ విభన్నమైన పాత్రలు దక్కాయి. దాంతో కొంతకాలంగా కోలీవుడ్ లోనే ఆనంది పలు చిత్రాలు చేస్తోంది. అయితే తెలుగులోనూ ఇప్పుడిప్పుడే ఆమెను వెతుక్కుంటూ కొన్ని పాత్రలు వెళుతున్నాయి. ఆ మధ్య 'జాంబిరెడ్డి' లో హీరోయిన్ గా నటించిన ఆనంది... ఆ తర్వాత 'శ్రీదేవి షోడా సెంటర్, ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం' చిత్రాలలో నటించింది. తాజా ఇప్పుడు 'భైరవం' చిత్రంలోనూ నటిస్తోంది. అలానే ఆమె 'శివంగి' అనే చిత్రంలోనూ యాక్ట్ చేస్తోంది.

ఆనందితో పాటు వరలక్ష్మీ శరత్ కుమార్ (%ఝతీఝశ్రీఖఎంష్ట్రఎఱ ఝతీష్ట్రఎబఝతీ%), జాన్ విజయ్, డా. కోయ కిశోర్ ఇందులో కీలక పాత్రలు పోషించారు. 'శివంగి' మూవీని దేవరాజ్ భరణి ధరణ్ దర్శకత్వంలో నరేశ్ బాబు పి నిర్మించారు. ఈ పవర్ ఫుల్ విమెన్ సెంట్రిక్ మూవీ ఫస్ట్ కాపీ ఇటీవలే విడుదలై చక్కని స్పందన తెచ్చుకుంది. తాజాగా మేకర్స్ టీజర్ ను విడుదల చేశారు. ఓ గృహిణి జీవితంలో ఒక్క రోజులో జరిగిన ఊహించని సంఘటనల నేపథ్యంలో 'శివంగి' రూపుదిద్దుకుందని ఈ టీజర్ చూస్తుంటే అర్థమౌతోంది. ఒక క్రైమ్ సీన్ ను ప్రజెంట్ చేస్తూ ప్రారంభమైన ఈ టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఎ.హెచ్. కాషిఫ్, ఎబినేజర్ పాల్ సంగీతం అందించిన ఈ చిత్రానికి భరణి కె ధరన్ సినిమాటోగ్రాఫర్. మార్చి 7వ తేదీ ఈ సినిమా జనం ముందుకు రాబోతోంది.

## రూటు మార్చిన ముమైత్ ఖాన్






ఒకప్పటి క్రేజీ ఐటమ్ గర్ల్ ముమైత్ ఖాన్ కొంతకాల ంగా సినిమాలకు దూరంగా ఉంది. అయితే ఇప్పుడు మరో రంగంలో తనదైన ముద్రను వేసే పనిలో పడింది ముమైత్ ఖాన్. బ్యూటీ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ రంగంలోకి అడుగు పెట్టింది ప్రముఖ నటి, నృత్యతార ముమైత్ ఖాన్ (%వీబఝత్ ఖష్ట్రుఅ%). కొంతకాలంగా సినిమా రంగానికి దూరంగా ఉన్న ఆమె ఇప్పుడు వీలైక్ మేకప్ అండ్ హెయిర్ అకాడమీ డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తోంది. ఈ సంస్థ తాజాగా యూసఫ్ గూడాలో తన బ్రాంచ్ ను ప్రారంభించింది. బ్రైడల్, మేకప్, హెయిర్ స్టైలింగ్, కాస్మోటాలజీ, స్కిన్ కేర్, వెల్ నెస్ లో నైపుణ్యం పెంచేందుకు ఈ సంస్థ కృషి చేయబోతోంది.బ్యూటీ పరిశ్రమపై మక్కువ ఉన్న వారిని ప్రోత్సహించడానికి ఈ సంస్థను ఏర్పాటు చేశామని, ఈ రంగంపై అవగాహన కల్పించడంతో పాటు బ్రైడల్ అండ్ హెయిర్ మేకప్ తో ట్రైనింగ్ ఇవ్వబోతున్నామని, విద్యార్థులను ప్రపంచ స్థాయిలో ట్రైయిన్డ్ స్పెషలిస్టులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ముమైత్ ఖాన్ చెప్పారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ముమైత్ ఖాన్ తో పాటు కో ఫౌండర్స్ కెయిత్, జావేద్, ఆర్టిస్టులు జ్యోతి (), అక్సాఖాన్ ,సింగర్ రోల్ రైడా , డాన్స్ మాస్టర్ జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో వస్తున్నా

'నా గత చిత్రాల్లో వరుసగా సీరియస్ పాత్రలు చేశాను. ఈసారి వాటికి భిన్నంగా మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఉండాలని 'మజాకా' చిత్రం చేశాను. ఇలాంటి కాన్సెప్టతో ఇప్పటివరకూ మరో చిత్రం రాలేదు' అని హీరో సందీప్ కిషన్ అన్నారు. ఆయన హీరోగా నక్కిన త్రినాథరావు దర్శకత్వం వహించిన చిత్రమిది. రాజేశ్ దండా నిర్మించారు. ఈ నెల 26న విడుదలవుతోంది. ఈ సందర్భంగా సందీప్ కిషన్ మీడియాతో మాట్లాడారు. గతంలో 'బీరువా, వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్' లాంటి కొన్ని హాస్య చిత్రాల్లో నటించాను. కానీ వాటిలో పూర్తి స్థాయి కామెడీ పాత్ర చేయలేదు. 'మజాకా'లో ఆద్యంతం వినోదాన్ని పంచేలా నా పాత్ర ఉంటుంది. సినిమా లో చాలా సర్ప్రైజ్‌లు, ఫన్, ఎంటర్‌టైన్‌మెంట్ ఉన్నాయి. 'మజాకా' క్లీన్ కామెడీ ఎంటర్‌టైనర్. నా కెరీర్‌లో ఇదే తొలి పూర్తిస్థాయి కామెడీ ఎంటర్‌టైనర్.బంధువులు, స్నేహితులతో సంబంధం లేకుండా బతికే తండ్రీ కొడుకుల జీవితంలో జరిగిన సంఘటనల ఇతివృత్తంగా కథ సాగు తుంది. ఈ సినిమాలో అన్న గారిని తీసుకోవాలనే ఆలోచన త్రినాథరావు గారిదే. అంత అందగత్తెను రావు రమేశ్ ప్రేమించే క్రమంలో పుట్టే వినోదం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఒక సన్నివేశాన్ని ఎలా తీస్తే పండుతుందో త్రినాథరావుకు తెలుసు. అందుకే ఆయన వరుస హిట్లు కొడుతున్నాడు. విజయ్‌గారబ్బాయి సంజయ్ దర్శకత్వంలో నటిస్తున్న చిత్రం షూటింగ్ ప్రారంభమైంది. న్యూ ఏజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. సంజయ్ బాగా కష్టపడుతున్నాడు. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ కోసం ఒక వెబ్‌సిరీస్ చేస్తున్నాను. త్వరలో 'ఫ్యామిలీ మాన్ 3' రాబోతోంది.

# ఆ విషయం సందీప్ కు తెలియదట!




పీపుల్స్ స్టార్' అనగానే అందరికీ గుర్తొచ్చే వ్యక్తి ఆర్. నారాయణ మూర్తి. విప్లవాత్మక చిత్రాలు తెరకెక్కించే నారాయణమూర్తికి ఉన్న ఆ బిరుదును తాజాగా 'మజాకా' నిర్మాత అనిల్ సుంకర... హీరో సందీప్ కిషన్ కు కట్టబెట్టేశారు. యువ కథానాయకుడు సందీప్ కిషన్ కు 'పీపుల్ స్టార్' అనే బిరుదును ఇవ్వడంపై గత రెండు రోజులుగా సోషల్ మీడియాలోనే కాదు చిత్రసీమలోనూ చర్చ జరుగుతోంది. తాజాగా ఈ విషయంపై సందీప్ కిషన్ తో పాటు ఆ బిరుదును అతనికి ఇచ్చిన నిర్మాత అనిల్ సుంకర (%ూఅఱశ్రీ ూబఅఝతీఝ%) సైతం స్పందించారు. ఆదివారం సందీప్ కిషన్ నటిస్తున్న 30వ చిత్రం 'మజాకా' (%వీఝఓఝఝ%) ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. ప్రేమలో పడిన తండ్రీ కొడుకుల కథతో ఈ చిత్రాన్ని వినోదాత్మకంగా దర్శకుడు త్రినాథరావు నక్కిన (%ుతీఱఅఝనష్ట్రుతీఝశీ చీఝసఎఱఅఝ%) తెరకెక్కించినట్టు ఈ ట్రైలర్ చూస్తుంటే అర్థమౌతోంది. ఈ నెల 26న శివరాత్రి కానుకగా 'మజాకా' జనం ముందుకు రాబోతోంది. ఈ విషయం ఇలా ఉంటే... ఈ వేదికపై 'పీపుల్స్ స్టార్' అనే బిరుదుపై సందీప్ కిషన్ వివరణ ఇచ్చాడు. నిజానికి పేరు ముందు బిరుదులు పెట్టుకోవడంపై తనకంత ఆసక్తి ఉండదని అన్నాడు. వాటి గురించి పట్టించుకోననీ చెప్పాడు. అంతేకాదు... అసలు 'పీపుల్స్ స్టార్' అనే బిరుదు ఆర్. నారాయణమూర్తికి ఉందనే విషయమే తనకు తెలియదని అన్నాడు. దాదాపు పదిహేనేళ్ళుగా చిత్రసీమలో సందీప్ కిషన్ ఉన్నాడు. అంతేకాకుండా అతని మేనమామలు ఛోటా కె నాయుడు, శ్యామ్ కె నాయుడు సైతం ఈ రంగంలో కొన్నేళ్ళుగా సినిమాటోగ్రాఫర్స్ గా రాణిస్తున్నారు. మరి ఇంతకాలంగా ఈ రంగంలో ప్రత్యక్ష సంబంధం ఉన్న సందీప్ కిషన్... ప్రముఖ నటుడు, దర్శక నిర్మాత ఆర్. నారాయణమూర్తికి 'పీపుల్స్ స్టార్' అనే బిరుదు ఉందని తెలియదనడం కాస్తంత విడ్డూరంగా ఉందని కొందరు చెవులు కొరుక్కుంటున్నారు.

'మజాకా' చిత్ర నిర్మాత అనిల్ సుంకర అయితే... సందీప్ కిషన్ కు 'పీపుల్స్ స్టార్' అనే బిరుదు తానే ఇచ్చానని చెప్పారు. 'వెంకటాద్రి ఎక్స్ ప్రెస్' నాటి సందీప్ కిషన్ కాదని... ఇప్పుడు అతని స్థాయి పెరిగిందని, అసలు ఈ బిరుదు ఎందుకు ఇచ్చామో రాబోయే రోజుల్లో తెలుస్తుందని అన్నారు. సందీప్ కిషన్ నటుడిగా చక్కని విజయాలను అందుకోవాలని, మల్టిపుల్ లాంగ్వేజెస్ లో ఆర్టిస్ట్ గా మరింత గుర్తింపు తెచ్చుకోవాలని అందరూ కోరుకుంటారు. అందులో సందేహమే లేదు. కానీ ఆర్. నారాయణమూర్తికి ఉన్న బిరుదును లాగేసుకుని... ఇంకే బిరుదులు లేనట్టుగా అదే సందీప్ కిషన్ కు పెట్టడం భావ దారిద్రం కాకమరేమిటని కొందరు ప్రశ్నిస్తున్నారు.




## రెడ్డి మామా.. బరాబర్ ప్రేమిస్తా



చంద్రహాస్ హీరోగా నటిస్తున్న 'బరాబర్ ప్రేమిస్తా' చిత్రంలోని 'రెడ్డి మామా' అంటూ సాగే మాస్ సాంగ్‌ను నిర్మాత దిల్ రాజు విడుదల చేశారు. సురేశ్ గంగుల రాసిన ఈ పాటను...
చంద్రహాస్ హీరోగా నటిస్తున్న 'బరాబర్ ప్రేమిస్తా' చిత్రంలోని 'రెడ్డి మామా' అంటూ సాగే మాస్ సాంగ్‌ను నిర్మాత దిల్ రాజు విడుదల చేశారు. సురేశ్ గంగుల రాసిన ఈ పాటను నకాష్ అజీజ్, సాహితి చాగంటి పాడారు. మిస్ ఇండియా ఫైనలిస్ట్ మేఘనా ముఖర్జీ హీరోయిన్. సంపత్ రుద్ర దర్శకత్వంలో గెడా చందు, గాయత్రి చిన్ని, ఏవీఆర్ నిర్మిస్తున్నారు.

# క్రీడోదయం

# కోహ్లీ సెంచరీ.. పాకిస్తాన్‌పై టీమిండియా ఘన విజయం



దుబాయ్ వేదికగా జరిగిన అత్యంత ఆసక్తికర మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై టీమిండియా ఘన విజయం సాధించింది. ఏకంగా 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. చాలా రోజుల తర్వాత కింగ్ కోహ్లీ మళ్లీ ముందుండి ఛేజింగ్‌ను విజయవంతంగా పూర్తి చేశాడు. అద్భుతమైన సెంచరీ సాధించాడు.

అత్యంత ఆసక్తికర మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై టీమిండియా ఘన విజయం సాధించింది. ఆరు వికెట్ల తేడాతో పాకిస్తాన్‌ను ఓడించింది. చాలా రోజుల తర్వాత కింగ్ కోహ్లీ (100) మళ్లీ ముందుండి ఛేజింగ్‌ను విజయవంతంగా పూర్తి చేశాడు. తన కెరీర్‌లో 51వ సెంచరీ సాధించాడు. %--%ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్%--% గా నిలిచాడు. అతడికి శ్రేయస్ అయ్యర్ (56), శుభ్‌మన్ గిల్ (46) సహకరించారు. రోహిత్ శర్మ (20), హార్దిక్ (8) త్వరగానే అవుట్ అయ్యారు. కోహ్లీ, గిల్, శ్రేయస్ పిచ్‌ను పూర్తిగా అర్థం చేసుకుని పరుగులు రాబట్టారు. కోహ్లీ, శ్రేయస్ పాక్ బౌలర్లకు ఎలాంటి అవకాశమూ ఇవ్వకుండా చక్కటి సమన్వయంతో ఆడారు. ముఖ్యంగా కోహ్లీ చాలా రోజుల తర్వాత తన ట్రేడ్ మార్క్ షాట్లతో అలరించాడు. అద్భుతమైన కవర్‌డ్రైవ్‌లతో ఎంతో ఆత్మవిశ్వాసంగా ఆడాడు. పాక్ ఫీల్డర్లు క్యాచ్ వదిలేయడం కూడా కోహ్లీకి కలిసి వచ్చింది. మరోవైపు శ్రేయస్ కూడా సాధికారికంగా ఆడాడు. అనవసర షాట్లు కొట్టకుండా సమయోచితంగా రాణించాడు. 56 పరుగులు చేసి చివర్లో అవుట్ అయ్యాడు. పాక్ బౌలర్లు పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. దీంతో భారత్ 42.3 ఓవర్లలోనే పాకిస్తాన్ నిర్దేశించిన టార్గెట్‌ను చేరుకుంది. అంతకు ముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న



పాకిస్తాన్ 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ రిజ్వాన్ (77 బంతుల్లో 46), షకీల్ (76 బంతుల్లో 62) చెప్పుకోదగ్గ స్కోర్లు సాధించారు. కుల్‌దీప్ మూడు వికెట్లు పడగొట్టాడు.

హార్దిక్ పాండ్యా రెండు వికెట్లు దక్కించుకున్నారు. హర్షిత్ రాణా, జడేజా, అక్షర్ పటేల్ ఒక్కో వికెట్ పడగొట్టారు. అక్షర్ పటేల్ అద్భుత ఫీల్డింగ్ చేసి ఇద్దరిని రనౌట్ చేశాడు. ఈ టోర్నీలో భారత్ తన తర్వాతి మ్యాచ్‌ను న్యూజిలాండ్‌తో మార్చి 2వ తేదీన ఆడబోతోంది.

# దుబాయ్ స్టేడియంలో చిరంజీవి..



**భారత్-పాక్ మ్యాచ్ చూస్తూ ఎంజాయ్..**

భారత్-పాక్ మ్యాచ్‌ను సామాన్య క్రికెట్ ప్రేమికులే కాదు.. సెలబ్రిటీలు సైతం ఎంతో ఆసక్తిగా వీక్షిస్తున్నారు. కొందరు నేరుగా స్టేడియంకు వెళ్లి వీక్షిస్తుండగా, మరికొందరు టీవీల ద్వారా చూస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి దుబాయ్ స్టేడియంలో ప్రత్యక్షమయ్యారు.

క్రికెట్ ప్రేమికులు ఎంతో ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న భారత్-పాకిస్తాన్ (%×అ జ ఘ౧౯%) క్రికెట్ మ్యాచ్ ప్రారంభమైంది. ఈ మ్యాచ్‌ను సామాన్య క్రికెట్ ప్రేమికులే కాదు.. సెలబ్రిటీలు సైతం ఎంతో ఆసక్తిగా వీక్షిస్తున్నారు. కొందరు నేరుగా స్టేడియంకు వెళ్లి వీక్షిస్తుండగా, మరికొందరు టీవీల ద్వారా చూస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి దుబాయ్ స్టేడియంలో ప్రత్యక్షమయ్యారు. చిరంజీవి పెవిలియన్‌లో కూర్చుని ఆసక్తిగా మ్యాచ్ వీక్షిస్తూ టీవీ స్క్రీన్‌పై పలుసార్లు కనిపించారు.

మరోవైపు మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ, నటుడు సన్నీ డియోల్ కలిసి టీవీలో మ్యాచ్ చూస్తున్న దృశ్యాలు కూడా వైరల్ అవుతున్నాయి. కాగా, టాస్ గెలిచిన పాకిస్తాన్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. స్లో పిచ్‌పై పాకిస్తాన్ బ్యాటర్లు చాలా నెమ్మదిగా ఆడుతున్నారు. కాస్త దూకుడు పెంచి బౌండరీలు కొడుతున్న పాక్ ఓపెనర్ బాబర్ అజామ్ (23)ను హార్దిక్ పాండ్యా పెవిలియన్‌కు చేర్చాడు. మరో ఓపెనర్ ఇమామ్ ఉల్ హక్ (25 బంతుల్లో 10) రనౌట్ అయ్యాడు. అక్షర్ పటేల్ విసిరిన త్రోకు రనౌట్ అయ్యాడు. ప్రస్తుతం 25 ఓవర్లలో పాకిస్తాన్ 2 వికెట్లు కోల్పోయి 99 పరుగులు చేసింది ప్రస్తుతం మహ్మద్ రిజ్వాన్ (53 బంతుల్లో 24), షౌద్ షకీల్ (47 బంతుల్లో 29) క్రీజులో ఉన్నారు. స్పిన్నర్లు బౌలింగ్ చేస్తున్నారు. ఈ మ్యాచ్‌లో కూడా ఓటమి పాలైతే ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి పాకిస్తాన్ దాదాపు నిష్క్రమించినట్లే. అందుకే ఈ మ్యాచ్‌ను పాకిస్తాన్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. కాగా, టీమిండియా గత మ్యాచ్‌లో బరిలోకి దిగిన టీమ్‌తోనే మార్పులేమీ లేకుండా బరిలోకి దిగింది. పాకిస్తాన్ మాత్రం గత మ్యాచ్‌తో పోల్చుకుంటే ఓ మార్పుతో బరిలోకి దిగింది.

## ఈ వారం డబ్బింగ్ చిత్రాలదే పై చేయి!

ఫిబ్రవరి 21న తెలుగులో ఐదు చిత్రాలు విడుదలైతే, అందులో మూడు స్ట్రయిట్ తెలుగు సినిమాలు, రెండు తమిళ డబ్బింగ్ మూవీస్. చిత్రం ఏమిటంటే... తెలుగు స్ట్రయిట్ మూవీస్ కంటే డబ్బింగ్ సినిమాలే ఈ వీకెండ్ లో సందడి చేస్తున్నాయి. పోనీ అవేమైనా తమిళ స్టార్ హీరోలు నటించిన సినిమాలా? అంటే కాదు. నటులుగా ఇప్పుడిప్పుడే బులిబులి అడుగులు వేస్తున్న వాళ్లు చేసిన సినిమాలు. ఈ శుక్రవారం తెలుగులో 'బాపు(%డీఘ్ఞజూబ%)', 'రామం రాఘవం (%ఞఘ్ఞఐ ఞఘ్ఞఘ్ఞఙఘ్ఞఐ%)', 'ది డెవిల్స్ ఛైర్' సినిమాలు వచ్చాయి. 'బాపు' సినిమా కథ నచ్చి సీనియర్ నటుడు బ్రహ్మాజీ అసలు రెమ్యూనరేషనే తీసుకోకుండా చేశానని చెప్పారు. దయా దర్శకత్వం వహించిన ఈ సినిమా తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కింది. ఓ సన్నకారు రైతు కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్ని తాళలేక అందులోంచి బయటపడటం కోసం ఇంటి పెద్దాయనను తుదముట్టించడానికి సిద్ధపడే నిస్సహాయతను ఈ సినిమాలో చూపించారు. బ్రహ్మాజీ తో పాటు ఆమని 'బలగం' సుధాకర్ రెడ్డి, అవసరాల శ్రీనివాస్ ), ధన్య బాలకృష్ణ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమాలోని చేదు నిజాలను తట్టుకోవడానికి, సినిమాను ప్రోత్సహించడానికి జనాలు ఆసక్తి చూపించడం లేదు. ఇక మరో సినిమా ధనరాజ్ హీరోగా నటించి, తొలిసారి దర్శకత్వం వహించిన 'రామం రాఘవం'. ఈ సినిమాలో ధనరాజ్ (%ఙఘ్ఞఅఊఘఞ%) తండ్రిగా ప్రముఖ నటుడు, దర్శకుడు సముతిరఖని (%ఘ్ఞఖఎష్ట్రఊఘఞఙ్ఘఅఐ%) నటించారు. అలానే ఆయన భార్యగా ప్రమోదిని చేసింది. ఇతర కీలక పాత్రలను చక్కని గుర్తింపు ఉన్న నటీనటులే చేశారు. అయితే... ఇది కూడా 'బాపు' మాదిరి కథాంశంతో తెరకెక్కిందే. తండ్రి ఆదర్శాన్ని అర్థం చేసుకోలేని కొడుకు తప్పుడు మార్గంలోకి వెళ్ళిపోయి, చివరకు తండ్రినే హతమార్చాలని అనుకుంటాడు. నటీనటులు ప్రతిభా పాటవాలు ఎలా ఉన్నా... ఈ కథను కూడా జనాలు పెద్దంతగా మనసుకు ఎక్కించుకోవడం లేదు. ఇక మూడో సినిమా 'ది డెవిల్స్ ఛైర్' గురించి ఎవరూ మాట్లాడుకోవడం లేదు. స్ట్రయిట్ తెలుగు సినిమాల పరిస్థితి ఇలా ఉంటే... చిత్రంగా ఈ శుక్రవారం విడుదలైన రెండు తమిళ చిత్రాలు బెటర్ టాక్ ను, కలెక్షన్స్ ను తెచ్చుకున్నాయి. గతంలో 'పా పాండి' సినిమాను డైరెక్ట్ చేసిన ధనుష్ (%ఞఘ్ఞఙఞబంవ్ర%) గత యేడాది 'రాయన్' మూవీని తెరకెక్కించాడు.

## సమ్మర్ కే జాతకం చెబుతానంటున్న సారంగపాణి



ప్రియదర్శి, రూప కొడవాయూర్ జంటగా నటించిన సినిమా 'సారంగపాణి జాతకం'. మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కించిన ఈ చిత్రం వేసవి కానుకగా విడుదల కాబోతోంది. శ్రీదేవి మూవీస్ పతాకంపై సీనియర్ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ నిర్మిస్తున్న సినిమా 'సారంగపాణి జాతకం' . మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో ప్రియదర్శి రూప కొడవాయూర్ జంటగా నటించారు. ఇప్పటికే ఈ సినిమాను విడుదలైన టైటిల్ సాంగ్ 'సారంగో సారంగా', 'సంచారి సంచారీ' ట్రెండ్ అవుతున్నాయి. అలానే టీజర్ కు మంచి స్పందన లభిస్తోంది. 'జెంటిల్ మన్, సమ్మోహనం' చిత్రాల దర్వాత శ్రీదేవి మూవీస్ బ్యానర్ లో మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కిస్తున్న మూడో చిత్రమిది. ఈ సినిమాను వేసవి కానుకగా విడుదల చేయబోతున్నట్టు మేకర్స్ తాజాగా తెలిపారు. సినిమా చిత్రీకరణ పూర్తయ్యిందని, డబ్బింగ్ తో పాటు ఇతర పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ సైతం తుదిదశకు చేరుకుందని తెలిపారు. మనిషి భవిష్యత్తు చేతి రేఖల్లో ఉంటుందా? చేసే చేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు ఈ సినిమా జవాబు ఇస్తుందని, ఇంటిల్లిపాదిని కడుపుబ్బా నవ్వించే సన్నివేశాలు ఇందులో ఉంటాయని మోహనకృష్ణ ఇంద్రగంటి తెలిపారు. వివేక్ సాగర్ ) ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు.

## దుబాయిలో లోకేశ్.. జై షాతో భేటీ

**తనయుడితో కలిసి క్రికెట్ మ్యాచ్ వీక్షించిన మంత్రి**





ఏపీలో క్రికెట్ క్రీడాభివృద్ధికి కావాల్సిన మౌలిక వసతుల కల్పనపై ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ చైర్మన్ జై షాతో చర్చించినట్లు మంత్రి నారా లోకేశ్ ఎక్స్‌లో పేర్కొన్నారు. తన కుమారుడు దేవాన్ష్‌తో కలిసి లోకేశ్ ఆదివారం దుబాయి ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగుతున్న ఇండియా, పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్‌ను తిలకించారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ చైర్మన్ జై షాతో లోకేశ్ కొద్దిసేపు భేటీ అయ్యారు. ఏపీలో క్రికెట్ క్రీడాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు లోకేశ్ పేర్కొన్నారు.

## పెళ్లి పీటలపై నుంచి పరీక్షా కేంద్రానికి..!

- **తలపై జీలకర్ర, బెల్లం తీసేయాలన్న భద్రతా సిబ్బంది**
- **ససేమిరా అన్న వధువు..**
- **అనుమతించిన ప్రిన్సిపాల్**



తిరుపతి(విద్య), ఫిబ్రవరి 23

పెళ్లిపీటల మీద నుంచి నేరుగా గ్రూప్-2 పరీక్షకు ఓ నవవధువు హాజరయ్యారు. తిరుపతికి చెందినమమతకు ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో చిత్తూరులో వివాహం జరిగింది. ఆమె తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల పరీక్షా కేంద్రంలో మెయిన్స్ రాయాల్సి ఉంది. దీంతో ఉదయం 10గంటల సమయంలో పెళ్లి దుస్తులతోనే పరీక్షా కేంద్రం వద్దకు చేరుకున్నారు. ప్రవేశద్వారం ఉన్న భద్రతా సిబ్బంది ఆమెను ఆపి, తలపై జీలకర్ర, బెల్లం, తమలపాకు తీసేసి లోపలకు వెళ్లాలని సూచించారు. దీనికి ఆమె నిరాకరించడంతో విషయాన్ని పరీక్ష కేంద్రం ఇన్‌చార్జి, ప్రిన్సిపల్ నారాయణమ్మ దృష్టికి తీసుకెళ్లారు. ఆమె బయటకు వచ్చి నవవధువుతో మాట్లాడారు. అనంతరం ఏపీపీఎస్సీ అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇచ్చారు. వారి సూచన మేరకు తలపై తమలపాకును తీసి జీలకర్ర, బెల్లాన్ని పరిశీలించిన అనంతరం పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609